

## నిత్యం సైబర్, రహదారి ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

- ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి
- రహదారి ప్రమాదాల నివారణలో ప్రజల భాగస్వామ్యం అవసరం
- రహదారుల ప్రమాదాల నివారణకు అవగాహన కీలకం : కలెక్టర్ అంకిత్

వివరాలు మెయిన్‌లో..


మనం
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
www.manamepaper.com | శనివారం | 18 | ఏప్రిల్ | 2026 | పేజీలు : 17

# రోడ్డు భద్రత.. అందరి బాధ్యత

- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- రాహ–వీర్ పథకం క్రింద గోల్డెన్ అవర్లో సహాయం చేసిన వారికి 25 వేలు బహుమతి
- జిల్లాలో 30 బ్లాక్ స్పాట్లను సరిదిద్దడంతో ప్రమాదాలు తగ్గుదల
- రాంగ్ సైడ్ డ్రైవింగ్‌పై ఏఐ ద్వారా చర్యలు
- హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరి... నిర్లక్ష్యం ప్రాణాంతకం
- ఆర్టీవో కార్యాలయంలో వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, ఏప్రిల్ 17(మనం బ్యూరో):** రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా రవాణాధికారి కార్యాలయంలో నిర్వహించిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, లా అండ్ ఆర్డర్ అదనపు డిసిపి ప్రసాదరావు లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకు ముందు ఆర్టీఓ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. రాహ–వీర్, పిఎం రాహత్ అనే రెండు కొత్త పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రమాద బాధితులను గోల్డెన్ 17లో..



# గోనెసంచుల గుట్టు బట్టబయలు..

- మార్క్ ఫెడ్లో మాఫియా రాజ్యం!
- 30 వేల గోనె సంచుల గోల్‌మాల్ ఆరోపణలు
- అధికారులపై అనుమానాలు
- విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి
- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు



వివరాలు 17లో..

# ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## తహశీల్దార్ కి వినతి పత్రం అందజేత



**వైరా, ఏప్రిల్ 17 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ పిలుపుమేరకు టీజీఏజెఏసి వైరా ఆధ్వర్యంలో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ ఆఫీసు వద్ద నిరసన ప్రదర్శన చేసి తహసీల్దార్ సురేష్ బాబు కి వినతి పత్రం అందజేశారు. టీజీ ఏ జె ఏ సి బాధ్యులు మాట్లాడుతూ రెండవ పిఆర్సి కమిషన్ రిపోర్ట్ తెప్పించి వెంటనే అమలు చేయాలని,పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని,ప్రభుత్వం పెండింగ్ బిల్లులు నెలకు ?700 కోట్లు విడుదల చేసినప్పటికీ, రాష్ట్రంలో నెలకు సగటున 600 మంది ఉద్యోగులు రిటైర్ అవుతుండటంతో బకాయిలు భారీగా పేరుకు పోతున్నాయని ఏకమొత్తంగా పెండింగ్ లో ఉన్న రూ13000 కోట్లను వెంటనే విడుదల చేసి పెన్షనర్స్ కుటుంబాలు ఇబ్బందులు పడకుండా చూడాలని, డిమాండ్ చేశారు.అలాగే ఆరోగ్య కార్డులను వెంటనే మంజూరు చేసి అమలు చేయాలని,కొత్త ఈ హెచ్ ఎస్ స్కీం విధి విధానాలను వెంటనే రూపొందించి, మే 1న నుండి వైద్య సేవలు అందించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని,రాష్ట్రంలో కాంట్రిబ్యూషన్ పెన్షన్ (సి పి ఎస్ )ను రద్దుచేసి పాత పెన్షన్ స్కీం (ఓపిఎస్) ను పునరుద్ధరణ చేయాలని, కోరారు. ఈకార్యక్రమంలో టీజీ ఏ జె ఏ సి నాయకులు, పిశరత్ బాబు చల్లా కృష్ణారావు, మాచర్ల జయశంకర్, సూర్య ప్రకాష్ రావు వెలిశెట్టి నరసింహారావు, వేమిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, పి భాస్కరరావు, ఎ. సుధాకర్, ఉపేందర్, ప్రకాశం, ఆకుల నాగేశ్వరరావు, విజయ్ కుమార్ ,బోసు బాబు, కరుణాకర్ , పి బాలాజీ, తన్నీరు ప్రవీణ్ కుమార్, జూనియర్ లెక్చరర్స్, సుధాకర్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మాధవరావు, రిజిస్టర్ ఆఫీస్ డిపార్ట్మెంట్ సాయికృష్ణ, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ సుధారాణి, ఏటిఓ ప్రసన్నకుమార్ గారు, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పంచాయతీరాజ్ సిబ్బంది హెల్త్ డిపార్ట్మెంట్ ఇరిగేషన్ శాఖ బాధ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ రెండో పీఆర్సీ అమలు చేయాలి: ఉద్యోగ సంఘాల నిరసన



**కొణిజర్ల, ఏప్రిల్ 17 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో రెండో పీఆర్సీని వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి కొణిజర్ల కమిటీ డిమాండ్ చేసింది. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మధ్యాహ్నం కొణిజర్ల మండల కేంద్ర పరిధిలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. కొణిజర్ల హై స్కూల్ నుండి మండల తహసీల్దార్ కార్యాలయం వరకు సుమారు 200 మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ర్యాలీగా వెళ్లి తమ నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం మండల తహసీల్దార్ ,మండల అభివృద్ధి అధికారికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, రెండో పీఆర్సీ కమిషన్ నివేదికను వెంటనే తెప్పించి అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం నెలకు రూ.700 కోట్లు పెండింగ్ బిల్లులు విడుదల చేస్తున్నప్పటికీ, ప్రతి నెలా సుమారు 600 మంది ఉద్యోగులు పదవీ విరమణ చేయడంతో బకాయిలు పెరుగుతున్నాయని తెలిపారు. అందువల్ల పెండింగ్‌లో ఉన్న రూ.13,000 కోట్లను ఒకేసారి విడుదల చేసి పెన్షనర్ల కుటుంబాలు ఇబ్బందులు పడకుండా చూడాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అందరికీ ఆరోగ్య కార్డులను వెంటనే మంజూరు చేసి, కొత్త ఈహెచ్ఎస్ విధి విధానాలను రూపొందించి మే 1వ తేదీ నుండి వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీం ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీం ఓపియస్ ను పునరుద్ధరించాలని, 2004 కు ముందు నోటిఫికేషన్ ద్వారా నియమితులైన ఉద్యోగులకు వెంటనే ఓపియస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ నాలుగు ప్రధాన డిమాండ్లతో పాటు రాష్ట్ర ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న 64 అంశాలను సత్వరమే పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మాదల ప్రసాదరావు, చిలుకూరు వీరస్వామి, మేరుగు రమేష్, ఏ బావ్ సన్, కాశీంపాషా, ఎస్కే సైదా, పుల్లాచారి, శివనారాయణ, లక్ష్మీనారాయణ, టీజీపీఓ జిల్లా అధ్యక్షుడు మన్నె గురుమూర్తి, టీఎన్‌జీవో నాయకులు పుల్లయ్య, ట్రెస జిల్లా నాయకులు రమేష్, నరేష్, రవీందర్, కెస్య ప్రవీణ్, రవికుమార్, యాస సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గోల్డెన్ అవర్ లో వైద్య సహాయం అందించి ప్రాణాలు కాపాడుదాం

## అడిషనల్ డీసీపీ అడ్మిన్







**వైరా ఏప్రిల్ 17 (మనం న్యూస్) :** రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి "గోల్డెన్ అవర్"లో సరైన వైద్య సహాయం అందిస్తే బాధితుడి ప్రాణాన్ని కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం అన్నారు. 'అరైవ్ అలైవ్' ప్రచార కార్యక్రమంలో భాగంగా "గోల్డెన్ అవర్ రెస్పాన్స్" శిక్షణా కార్యక్రమాన్ని వైరా మండలం, తాటిపుడి గ్రామంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం వంటి అత్యవసర సమయాల్లో బాధితుడికి దగ్గరగా ఉన్నవారు వెంటనే స్పందించి వైద్య సహాయం అందిస్తే ప్రాణాపాయం నుంచి తప్పించవచ్చని అన్నారు. అలా ఆస్పత్రికి చేర్చి ప్రాణాలు నిలిపిన వారిని "రాహ్ వీర్‌లు'గా గుర్తించి 25 వేల రూపాయ నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తోందన్నారు. అదేవిదంగా ప్రమాదాలు జరిగిన చోటుకురక్షించేందుకు వెళ్లే రహావీర్లకు కేసులు ఎదుర్కోవాల్సిన భయం లేదని స్పష్టం చేశారు. రహావీర్లకు ప్రత్యేకమైన గుర్తింపు ఉంటుందన్నారు. పోలీసు, ఇతర శాఖలు నుంచి ఎలాంటి కేసులు ఉండవన్నారు. ప్రమాద సమయాల్లో ఆకస్మికంగా వచ్చే గుండెపోటు వచ్చినప్పుడు, గుండె కొట్టుకోవడం ఆగిపోతే, సకాలంలో సీపీఆర్ చేయడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చుని, ఇది ఛాతీపై ఒత్తిడి కలిగించడం ద్వారా రక్త ప్రసరణను కృత్రిమంగా పునరుద్ధరించే అత్యవసర ప్రక్రియని, సకాలంలో సీపీఆర్ చేస్తే ప్రాణాలు నిలిచే అవకాశాలు పెరుగుతాయన్నారు. ఈ సందర్భంగా సీపీఆర్ ప్రథమ చికిత్స, అత్యవసర కాల్స్, పీఎం రహత్, నగదు ప్రోత్సాహం, సామాజిక బాధ్యత, గోల్డెన్ అవర్ రెస్పాన్స్ సమయం గురించి శిక్షణ, అవగాహన కల్పించారు. అనంతరం రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటప్రసాద్, ఎస్సై రామారావు, పవన్ పీహెచ్‌సీ డాక్టర్ పాల్గొన్నారు



# గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి

## ఐసీడీఎస్ సూపర్ వైజర్ బక్కమ్మ

**ఏన్కూరు, ఏప్రిల్ 17 (మనం న్యూస్) :** గర్భిణీలు, బాలింతలు ప్రతిరోజు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ బక్కమ్మ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని రాజులపాలెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లకావత్ సరోజ చేతుల మీదుగా గర్భిణీలకు శ్రీమంతం నిర్వహించారు. 3-6 సంవత్సరాల పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో నేర్పించే ఆటలు, పాటలు తల్లిదండ్రులకు చూపించారు. స్థానికంగా దొరికే చిరుధాన్యాలు, ఆకుకూరలను చిన్నారులకు తినిపించాలని, చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపడం ద్వారా చిన్నారుల భాషాభివృద్ధి, మేధో వికాసం పెరుగుతుందని తల్లిదండ్రులకు వివరించారు.

# ముదిగొండ పశువైద్యశాల ఆకస్మిక తనిఖీ



**ముదిగొండ ఏప్రిల్ 17 (మనం న్యూస్) :** ముదిగొండలో రాష్ట్ర పశు వైద్య సమర్ధక శాఖ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ సుబ్బారాయుడు ఆకస్మికంగా పశు వైద్యశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి అశోక్‌ను వ్యాక్సినేషన్ కార్యక్రమాల అమలు, పశువులకు అందిస్తున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఇందిరా పాల ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించిన ఆయన, పాల ఉత్పత్తికి అవసరమైన పరికరాలు అందుబాటులో ఉన్నాయా అనే విషయాన్ని పరిశీలించారు. అలాగే ఉత్పత్తి ప్రారంభమైన తర్వాత రైతుల నుంచి ఎంతమేరకు పాలు సేకరించగలరో వెలుగు సిబ్బందిని అడిగి వివరాలు సేకరించారు.ఈ కార్యక్రమంలో పీడీ కొండపల్లి శ్రీరామ్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి పురేందర్, అడిషనల్ పీడీ జయశ్రీ, ఎంపీడీవో భాస్కరరావు, ఏపీఎం సత్యనారాయణ, ఏపీఓ రంగనాయకమ్మ, సీసీ అనురాధ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు

**కొణిజర్ల, ఏప్రిల్ 17(మనం న్యూస్):** అత్యవసర పోలీసు సేవలైన అయిన డయల్ 100ను దుర్వినియోగం చేసి పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సూరజ్ తెలిపారు. డయల్ 100 సేవలను దుర్వినియోగం చేసి పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన కారణంగా తనికెళ్ళ గ్రామానికి చెందిన దేవర్ల రాజేష్ అనే వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు .గురువారం రాత్రి సుమారు 10:30 గంటల సమయంలో తనికెళ్ళ గ్రామానికి చెందిన దేవర్ల రాజేష్ అనే వ్యక్తి డయల్ 100కు కాల్ చేసి పోలీసులను తన ఇంటికి పిలిపించాడు అని సంఘటన స్థలానికి చేరుకున్న బ్లూ కోల్ట్ కానిస్టేబ్బు అతడు అసభ్యకరంగా ప్రవర్తిస్తూ బూతులు తిడుతూ విధులను అడ్డుకున్నాడు అని అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సహాయం చేయడానికి ఏర్పాటు చేసిన డయల్ 100 సేవను ఈ విధంగా దుర్వినియోగం చేయడంతో పాటు పోలీసుల పనికి ఆటంకం కలిగించినందుకు అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు పోలీసులు సూచిస్తూ, డయల్ 100 అనేది అత్యవసర సేవ అని, దాన్ని కేవలం అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఉపయోగించాలని కోరారు. తప్పుడు సమాచారం ఇవ్వడం, పోలీసులను వేధించడం వంటి చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రాత్రికి రాత్రే కల్లంలోని మిర్చి మాయం

## పోలీసులకు మహిళా రైతు ఫిర్యాదు

**కారేపల్లి,ఏప్రిల్17(మనం న్యూస్):** ఆరుబయట కల్లంలో ఆరబోసిన మిర్చిని గుర్తుతెలియని వ్యక్తులు అపహరించిన ఘటన సింగరేణి మండల పరిధిలోని గుడితండాలో గురువారం రాత్రి చోటుచేసుకుంది.బాధితురాలు,మిర్చి పండించిన మహిళా రైతు భూక్యా పద్మ తెలిపిన వివరాల ప్రకారం గుడితండా గ్రామానికి చెందిన భూక్యా పద్మ తనకు చెందిన మిర్చి పంటను తోటను నుండి ఏరి కల్లంలో ఎండబెట్టింది.కల్లం వద్ద సీసీ కెమెరాను కూడా ఏర్పాటు చేశారు.గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అప్పీ ఆటోలో వచ్చి సుమారు 12 క్వింటాళ్ల మిర్చిని ఎత్తుకెళ్ళారు.తెల్లవారిన తర్వాత వచ్చి చూడగా కల్లంలో మిర్చి కనిపించలేదు.సీసీ కెమెరా రికార్డులో కొందరు మిర్చిని ఆటోలో ఎత్తుకెళ్లినట్లు ఉందని వారిని గుర్తించి న్యాయం చేయాలని బాధితురాలు పోలీసులకు పిర్యాదు చేసింది. భర్త చనిపోయిన కుటుంబ భారాన్ని మోస్తున్న ఆమె అప్పు చేసి మరీ మిర్చితోట సాగుచేసినట్లు తెలిపారు.కల్లంలో మిర్చి ఎత్తుకెళ్లటంతో ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో ఆవేదన వ్యక్తం చేసి కారేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# సుంద్రా గ్లోబల్లో ఉద్యోగావకాశాలు

## – ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో క్యాంపస్ నియామకాలు

**ఖమ్మం, ఏప్రిల్ 17(మనం న్యూస్):** ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో క్యాంపస్ రిక్రూట్మెంట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఖమ్మం కు చెందిన సుంద్రా గ్లోబల్ సంస్థ జిఐఎస్ భౌగోళిక సమాచార వ్యవస్థ ఇంజనీర్ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించింది. ఈ నియామకాలలో ఎంపికైన విద్యార్థులకు నెలకు 15,000 జీతం అందించనున్నట్లు కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్యాంపస్ నియామక కార్యక్రమం ద్వారా తమ విద్యార్థినులు మంచి సంస్థలో ఉద్యోగ అవకాశాలు పొందడం ద్వారా మిగతా విద్యార్థినులకు స్ఫూర్తిదాయకమన్నారు. గ్రామీణ ప్రాంతాల మహిళా విద్యార్థులను సాంకేతికంగా, నైపుణ్యంగా అభివృద్ధి చేసి, వారికి స్వయం ఉపాధి, గౌరవప్రదమైన ఉద్యోగ అవకాశాలు కల్పించడం తమ సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ కళాశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్య, ప్రాక్టికల్ ట్రైనింగ్, ఇంటర్న్షిప్ అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు విద్యార్థులను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్నామని, విద్యార్థినులు తమ బాధ్యతలను అర్థం చేసుకుని, క్రమశిక్షణతో, నిబద్ధతతో పనిచేస్తూ తమ వృత్తి జీవితంలో ముందుకు సాగాలని, ఈ అవకాశాన్ని మరింత అభివృద్ధి దిశగా మలచుకోవాలని తెలిపారు. మొత్తం 45 మంది హాజరైతే 20 మంది ఎంపికయ్యారని తెలిపారు. ఈ నియామక కార్యక్రమానికి సంస్థ ప్రతినిధులుగా ప్రాజెక్ట్ డెలివరీ మేనేజర్ బి. విజయ్ పాల్, ఆపరేషన్స్ మేనేజర్ జి. శ్యామ్, హెచ్.ఆర్ మేనేజర్, హెచ్.కే. జెస్సీ హాజరై ఇంటర్వ్యూలను నిర్వహించారు. ఈ సందర్భంగా




ప్రాజెక్ట్ మేనేజర్ బి.విజయ్ పాల్ మాట్లాడుతూ జిఐఎస్ ఇంజనీర్ అనేది జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ (జిఐఎస్) సాఫ్ట్వేర్, డేటాబేస్లు, అప్లికేషన్లను డిజైన్ చేయడం, అభివృద్ధి చేయడం, నిర్వహించడం వంటి కీలక బాధ్యతలను నిర్వహిస్తారని తెలిపారు. స్పేషియల్ డేటాను విశ్లేషణ, విజువలైజేషన్ కోసం ఉపయోగించడం, జిఐఎస్ వర్క్ఫ్లోను రూపొందించడం, ఆటోమేషన్ చేయడం, ఇతర సిస్టమ్స్తో సమన్వయం చేయడం ఈ ఉద్యోగంలో ముఖ్యమైన భాగమని చెప్పారు. అలాగే ఏఆర్సి జిఐఎస్, క్యూజిఐఎస్, ఎస్క్యూల్ వంటి టూల్స్పై నైపుణ్యం అవసరమని వివరించారు. ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకట రమణ మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని, తమ నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకుంటూ, భవిష్యత్తులో ఉన్నత స్థానాలను చేరుకోవాలని, ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో మానసిక స్థైర్యాన్ని పెంపొందించటానికే మోడల్ ఎంసెట్, నీట్

### ప్రభుత్వ మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరరావు

### జిల్లా వ్యాప్తంగా ఏ.ఐ.ఎస్.ఎఫ్ మోడల్ ఎంసెట్, నీట్ విజయవంతం

**ఖమ్మం, ఏప్రిల్ 17(మనం న్యూస్):** పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఒత్తిడిని తట్టుకొని విజయాలు సాధించాలని మోడల్ టెస్టుల ద్వారానే విద్యార్థుల్లో మానసిక ధైర్యం పెరుగుతుందని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరరావు మాజీ రాష్ట్ర నాయకులు దండి సురేష్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా మోడల్ నీట్ మరియు మోడల్ ఎంసెట్ పరీక్షను నిర్వహించారు జిల్లా కేంద్రంలో స్థానిక డాక్టర్స్ అకాడమీ లో మోడల్ నీట్ ఇంజనీరింగ్ ప్రశ్నాపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన ప్రశ్నపత్రాల ఆవిష్కరణ సభలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మోడల్ పరీక్షలు రాయడం వల్ల విద్యార్థు లకు పరీక్షల పట్ల ఒక అవగాహన వస్తుందని, అదే విధంగా మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్వహించే ఎంసెట్, నీట్ పరీ క్షల్లో విద్యార్థులు ఎటువంటి భయాందోళనకు గురికాకుండా ఉండడానికి, ఎఐఎస్ఎఫ్ ఆధ్వ ర్యంలో 26 సంవత్సరాలుగా మోడల్ ఎంసెట్, నిర్వహిస్తున్నారని తెలిపారు. నీట్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం నిర్వహించే ప్రవేశ పరీక్షలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు విద్యార్థులకు సమయం వృధా కాకుండా పరీక్ష ఎలా రాయాలో అనేది ఉపయోగమన్నారు. వీటన్నింటికై ఒక అవగాహన కల్పించేందుకు ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మోడల్ పరీక్షలను నిర్వహిస్తు న్నామని, విద్యార్థులు ఆత్మస్థైర్యంతో




పరీక్షలు రాయాలని వారు అన్నారు. ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు రావి శివరామకృష్ణ. మాట్లాడుతూ విద్యార్థుల విజయమే లక్ష్యంగా ప్రణాళిక బద్ధంగా ఒత్తిడిని తట్టుకొని విజయాలు సాధించాలన్నారు సమాజంలో పోటీ పెరుగుతుందని పోటీకి తగ్గట్టుగా ఇష్టపడి కష్ట పడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించ వచ్చని ఓడిపోయామని కుంగిపోవద్దని ఓటమి రేపటికి విజయానికి నంది పలుకుతుందని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రొఫెసర్ సదానందం ఎఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర సమితి సభ్యులు తోట రామాంజనేయులు, ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ ,ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చింతల రమేష్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు మనోజ్, జిల్లా నాయకులు గోపి, పవన్, గోపి, వెంకటేష్ , చైతన్య, నరేందర్, బన్ను నాగేశ్వరరావు, ఉమా మహేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# గోల్డెన్ అవర్లో బాధితులను ఆస్పత్రికి తరలిస్తే ప్రాణాపాయముండదు...

**ఖమ్మం, ఏప్రిల్ 17(మనం న్యూస్):** రోడ్డు ప్రమాదం సమయంలో గోల్డెన్ అవర్లో బాధితులను ఆస్పత్రికి తరలిస్తే ప్రాణాపాయం నుంచి తప్పించవచ్చని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు అన్నారు.'అరైవ్ అలైవ్' ప్రచార కార్యక్రమంలో భాగంగా ఖమ్మం టూ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో సాధారణ ప్రజలు, విద్యార్థులతో కలిసి గోల్డెన్ అవర్ రెస్పాన్స్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించి, సీపీఆర్, ప్రథమ చికిత్స, అత్యవసర కాల్స్, పీఎం రహత్ నగదు ప్రోత్సాహం, సామాజిక బాధ్యత, గోల్డెన్ అవర్ రెస్పాన్స్ టైమ్ మొదలైన వాటి గురించి వివరించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ..ప్రమాదం నుండి బాధితులను కాపాడినవారికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. నగదు సాయంతో పాటు ప్రశంసాపత్రం కూడా అందిస్తారు. రోడ్డు




ప్రమాదంలో బాధితులను కాపాడేలా ప్రజలను ప్రోత్సహించేందుకు ఈ పథకాన్ని కేంద్రం అమలు చేస్తోందని తెలిపారు.



# ఖమ్మం

### ఖమ్మం కార్పొరేషన్- ఖమ్మం అర్బన్ - రఘునాథపాలెం

# 19న జెవివి ఆధ్వర్యంలో విద్యా సదస్సు

**ఖమ్మం, ఏప్రిల్ 17(మనం న్యూస్):** ఈ నెల 19న ఆదివారం ఖమ్మంలోని డిపిఆర్సి భవన్(ఏసి)లో విద్యాసదస్సు నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి.మోహన్, కె.రామారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 గంటలకు సదస్సు ప్రారంభమై మధ్యాహ్నం 1.00 గంటలకు ముగుస్తుందన్నారు. ఎన్ఈపి-2020- ఉన్నత విద్య-తీరుతెన్నులు అంశంపై ప్రముఖ విశ్లేషకులు డాక్టర్ అందె సత్యం, ఎన్సిఎఫ్ -2023-పాఠ్యాంశాల్లో మార్పులు అంశంపై విశ్రాంత ఆచార్యులు కోయ కోటేశ్వరరావు, తెలంగాణ పాఠశాల విద్య-సవాళ్లు అనే అంశంపై సొసైటీ ఫర్ ఛేంజ్ ఇన్ ఎడ్యుకేషన్, తెలంగాణ ప్రధాన కార్యదర్శి ఎడమ శ్రీనివాసరెడ్డి ప్రసంగిస్తారని తెలిపారు. ఈ విద్యా సదస్సుకు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు చెలిమల రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి శ్రీరాజా రాజా హాజరవుతారని తెలిపారు. విద్యాభిమానులు, విద్యావేత్తలు ఈ సదస్సుకు హాజరై జయప్రదం చేయాలని కోరారు.




# జాతీయ స్థాయి క్రీడల్లో 'సర్వజ్ఞ' విద్యార్థుల ప్రభంజనం

**ఖమ్మం, ఏప్రిల్ 17(మనం న్యూస్):** ఖమ్మం నగరంలోని వీడిఓస్ కాలనీ నందు గల సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు క్రీడారంగంలో తమ అసాధారణ ప్రతిభను చాటుతూ జాతీయ స్థాయిలో పాఠశాల పేరును మారుమోగించారు. ఈ నెల 6 నుండి 13వ తేదీ వరకు జరిగిన అండర్-14 జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు పతకాలతో తిరిగి రావడంతో పాఠశాలలో సందడి నెలకొంది. చెన్నైలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో అండర్-14 విభాగంలో విద్యార్థులు శ్యామ్, జశ్వంత్ సాయి, మరియు జాసిక్ తమ కృషి, పట్టుదలతో ఆడి ద్వితీయ స్థానాన్ని (రన్నరప్) కైవసం చేసుకున్నారు. టచ్ రగ్బీ విభాగంలో శశాంక్, హృతిక్ చంద్ర, మహిదర్, శ్రీకర్, సాత్విక్ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్, డైరెక్టర్ నీలిమ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో కేవలం పుస్తక పఠనమే కాకుండా, క్రీడలు కూడా ఒక అంతర్భాగం కావాలి. చదువు మేధస్సును పెంచితే, క్రీడలు శారీరక దృఢత్వాన్ని మరియు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదల'క్రీడల్లో గెలుపోటముల కంటే పట్టుదలతో పోరాడటం ముఖ్యం. నేడు జాతీయ స్థాయిలో రాణించిన ఈ విద్యార్థులు రేపు అంతర్జాతీయ స్థాయిలో దేశానికి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, కోచ్లు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# రేషన్ బియ్యం దందా సాగిస్తున్న జగదీష్ పై పీడీ యాక్ట్ అమలు:పోలీస్ కమిషనర్

**ఖమ్మం, ఏప్రిల్ 17(మనం న్యూస్):** రేషన్ బియ్యాన్ని దారి మళ్లించి దుర్వినియోగానికి పాల్పడుతున్న ఆత్మకూరి జగదీష్ పై పీడీ యాక్ట్ అమలు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. పేదలకు ఉచితంగా అందాల్సిన బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి, బయట రాష్ట్రాలక తరలిస్తుండటంతో ఖమ్మం జిల్లాలో 13 కేసులు, సూర్యాపేట, వరంగల్ జిల్లాలో రెండు కేసుల్లో ప్రధాన నిందుతుడుగా వున్న ఖమ్మం నగరానికి చెందిన ఆత్మకూరి జగదీష్ పై శుక్రవారం పీడీ యాక్ట్ అమలు చేసి హైదరాబాద్ చంచలగూడ సెంట్రల్ జైలు తరలించడం జరిగిందన్నారు.దీర్ఘకాలికంగా బియ్యాన్ని బ్లాక్ మార్కెటింగ్ చేస్తూ, తరచూ పట్టుబడటంతో పీడీ యాక్టు నమోదు చేసినట్లు తెలిపారు. పేదల కడుపు కొట్టే రేషన్ బియ్యం మాఫియాపై కఠిన చర్యలు తప్పవని అన్నారు.

మనం



# పాలేరు

కూసుమంచి - నేలకొండపల్లి- ఖమ్మం రూరల్ - తిరుమలాయపాలెం

## ఎస్ఐ కూచిపూడి జగదీష్‌కు జన్మదిన శుభాకాంక్షలు

### శాలువా కప్పి అభినందించిన కాకరవాయి కాంగ్రెస్ నాయకులు.



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 17 (మనం న్యూస్):** తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ కూచిపూడి జగదీష్ కు మండల కాంగ్రెస్ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకుడు కట్కూరి శ్రీనివాసరెడ్డి, తవడ బోయిన కృష్ణ, మోరపాక నాగయ్య, ఇందుర్తి మధుసూదన్ రెడ్డి కలిసి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా కట్కూరి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి మండలంలో శాంతి భద్రతల పరిరక్షణలో జగదీష్ విశేష కృషి చేశారని పేర్కొన్నారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో పకడ్బందీగా బందోబస్తు నిర్వహించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయడంలో ఆయన పాత్ర ప్రశంసనీయమని తెలిపారు. అదేవిధంగా మండలంలో డ్రగ్స్ నివారణకు కృషి చేయడం, రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటి చర్యలు తీసుకుంటూ ప్రజలకు దగ్గరగా సేవలు అందిస్తున్నారని కొనియాడారు.

## ఎస్ఐకి జన్మదిన శుభాకాంక్షలు

### మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ కుమార్



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 18 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ కూచిపూడి జగదీష్ కి శుక్రవారం నాడు మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ కుమార్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన దగ్గర నుండి మండలంలో శాంతిభద్రతలు పరిరక్షణలో ఆయన ఎనలేని కృషి చేశారని, జరిగిన స్థానిక సంస్థల ఎలక్షన్లలో పూర్తి బందోబస్తు ఏర్పాటు చేసి ఎక్కడ ఎలాంటి గొడవలు కాకుండా విజయవంతంగా ఎన్నికలు పూర్తి చేశారని ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ,మరొకసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని పోట్ల కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు తురక వేణు, పుల్లూరి మలుసూరు,గాదరి బాబు, మద్దెల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా వారోత్సవాల్లో అవగాహన కార్యక్రమం



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 18 (మనం న్యూస్):** రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా తిరుమలాయపాలెం కోక్కిరేణి క్రాస్ రోడ్ వద్ద ఎస్సై కూచిపూడి జగదీష్ మరియు డాక్టర్ రాజకుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు మరియు ప్రయాణికులకు రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, గాయపడిన వారికి ప్రథమ చికిత్స అందించే విధానం, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి గుండె పునరుద్ధరణ పద్ధతులు ఎలా చేయాలో వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో సమయానికి సరైన సహాయం అందిస్తే ప్రాణాలను కాపాడవచ్చని అధికారులు తెలిపారు. రోడ్డు మీద వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అధిక వేగం ప్రాణాలకు ప్రమాదకరమని హెచ్చరించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ వంటి భద్రతా పరికరాలను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, అలాంటి చర్యలను పూర్తిగా నివారించాలని చెప్పారు. ప్రమాదం జరిగిన వెంటనే సమీపంలోని ఆసుపత్రికి సమాచారం అందించి బాధితులకు త్వరితగతిన వైద్య సహాయం అందేలా చూడాలని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ ప్రాథమిక చికిత్సపై కనీస అవగాహన కలిగి ఉండటం చాలా అవసరమని, అవసరమైన సమయంలో ధైర్యంగా ముందుకు వచ్చి సహాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, అంబులెన్స్ డ్రైవర్లు, ప్రయాణికులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు జరగకుండా చూడాలి

### జిల్లా సంక్షేమ అధికారిణి డాక్టర్ వేల్పుల విజేత



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 17 (మనం న్యూస్):** ఈ వేసవి సెలవులను పిల్లలు ఆనందంగా ఆహ్లాదంగా గడపాలని ఒక్క బాల్య వివాహం కూడా నమోదు కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా సంక్షేమ అధికారిణి డాక్టర్ వేల్పుల విజేత అన్నారు యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సేవా సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన గోడ పత్రికలను శుక్రవారం కలెక్టరేట్ లో తన చాంబర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్త్రీ శిశు సంక్షేమ శాఖ పరంగా అన్ని రకాల జాగ్రత్తలు చర్యలు , అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ కొందరు తల్లిదండ్రులు రకరకాల కారణాలతో తమ పిల్లలకు వివాహ వయసు కంటే ముందస్తు వివాహం చేయడానికి ప్రయత్నించడం శోచనీయమన్నారు. బాలికా సాధికారత కోసం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు అంగన్వాడీల ద్వారా నిరంతర నిఘ , కౌమార బాలికలకు ఆరోగ్య విషయాలపట్ల అవగాహన కార్యక్రమాలు, భేటీ బచావో బేటి పడావో పథకం, సుకన్య సమృద్ధి యోజన తదితర కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేస్తున్నామన్నారు అయినప్పటికీ బాల్యవివాహాలు విషయం ఆందోళనకర కలిగిస్తుందని చట్టపరమైన నిషేధం ఉన్నప్పటికీ సామాజికంగా ఇంకా మార్పు రావాలని అన్నారు. ప్రతి ముగ్గురిలో కనీసం ఇద్దరు మహిళలు 10వ తరగతి కూడా పూర్తి చేయడం లేదని ఇది మహిళల అభివృద్ధి సామాజిక పురోగతికి పెద్ద అడ్డంకిగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వేసవి సెలవుల్లో 0 (సున్నా)బాల్య వివాహాలు నమోదు కావాలని దీనిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు బాలల సమస్యలు , బాల్య వివాహాలు గురించి చైల్డ్ లైన్ 1098 కి ఫోన్ చేసి తెలపాలన్నారు బాలల సంక్షేమ కమిటీ చైర్పర్సన్ భారతరాణి మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక సమాజంలో బాలికలకు అపారమైన అవకాశాలు ఉన్నాయని వారు ఎంత చదివితే అంతవరకు చదివేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని మగ పిల్లలను ఆడపిల్లలను సమానంగా చూడాలని అది కుటుంబం నుంచే మొదలుకావాలని అన్నారు తల్లిదండ్రులు పిల్లల యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దాలని బాల్య వివాహం చేసి వారి జీవితాన్ని అంధకారంలోకి నెట్టివేయడం బాధాకరమైన విషయం అని విచారం వ్యక్తం చేశారు. ముందస్తు వివాహం బాలికలకు శాపం లో మారుతుందని ఆరోగ్యపరంగా సామాజికంగా, కుటుంబ పరంగా మానసిక సమస్యలు గృహహింస అవగాహనలేమి అపరిపక్వత వలన జీవితాలు చిన్నాభిన్నం అవుతాయని అన్నారు కావున ఖమ్మం జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా చూసి ప్రతి ఒక్క బాలిక ఉన్నత స్థాయికి ఎదిగి జీవితంలో స్థిరపడిన తర్వాతనే వివాహం చేసుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సేవా సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ ఉమెన్ హబ్ బాధ్యులు సమరీన్, ప్రమీల తదితరులు పాల్గొన్నారు

## మూడో నేత్రానికే ముసుగు... పిండిప్రోలులో భారీ దొంగతనం!



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 17 (మనం న్యూస్)** తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో దొంగలు మరోసారి దుస్సాహసం ప్రదర్శించారు. ఇంటి యజమాని తన బంధువు అంత్యక్రియలకు వెళ్లి తిరిగి వచ్చేలోపే ఇల్లు గుల్ల చేశారు. మల్లెబోయిన యాదగిరి ఇంటిని లక్ష్యంగా చేసుకున్న దొంగలు 7 తులాల బంగారం, రూ.1 లక్ష నగదును ఎత్తుకెళ్లినట్లు సమాచారం. ఇదే సమయంలో ఆయన కిరాణా దుకాణం లో కూడా చోరీకి పాల్పడి హల్‌చల్ సృష్టించారు. తమ దూరపు బంధువు మరణానికి వెళ్లి అంత్యక్రియలు ముగించుకుని తెల్లవారి ఇంటికి వచ్చేసరికి ఇంట్లో జరిగిన సన్నివేశాన్ని చూసి కన్నీటి పర్యంతమైనారు కుటుంబ సభ్యులు. రూపాయి కూడా పెట్టి కొనుక్కున్న బంగారు ఆభరణాలని దొంగలు దొంగిలించటంతో అయోమయ స్థితిలో కుటుంబ సభ్యులు దిక్కుతోచని స్థితిలో నిరోమయ పరిస్థితిలో ఉండి పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. తన ఇంట్లో, కిరాణం షాపులో ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలను సైతం చాకచక్యంగా తప్పించి టెక్నాలజీని వాడుకొని సీసీ కెమెరాలు కంటపడకుండా కెమెరాలను పైకి లేపి దొంగతనానికి పాల్పడటం జరిగింది తాను రక్షణ కోసంఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు (మూడో నేత్రం) ఉండగానే దొంగలు వాటిని తప్పించుకొని చోరీ చేయడం కలకలం రేపుతోంది. టెక్నాలజీని సైతం మాయచేసిన ఈ ఘరానాదొంగల పనితీరుపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీస్ స్టేషన్లో కేసు నమోదు కాగా, దర్యాప్తు కొనసాగుతోంది. వరుస దొంగతనాలతో తిరుమలాయపాలెం మండల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. దొంగతనాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన నిఘా చర్యలు తీసుకోవాలని, పోలీసుల యువకులను రక్షణ కమిటీలుగా వేసి దొంగతనాలను అరికట్టేందుకు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు, రాత్రి పది గంటల తర్వాత పోలీస్ పికెటింగ్ నిర్వహించాలని గ్రామాలలో 10 గంటల తర్వాత ఎవరైనా అనుమానాస్పదంగా తిరిగితే వారిపై కఠిన చర్యలు తీసుకొని దొంగతనాలను అరికట్టాలని గ్రామస్తులు పోలీసులను కోరుతున్నారు. బాధితుడు మల్లెబోయిన యాదగిరి ఫిర్యాదు మేరకు ఎస్సై కూచిపూడి జగదీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## తెట్టెలపాడు గ్రామంలో మెరిసిన ఆణిముత్యం చిర్రా గాంధీ



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 17 (మనం న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఇంటర్మీడియట్ ద్వితీయ పరీక్ష ఫలితాల్లో తెట్టెలపాడు గ్రామానికి చెందిన చిర్రా కోటేశ్వరరావు రమాదేవి దంపతులకు మారుడైన చిర్రా గాంధీ 1000 మార్కులకు గాను 922 మార్కులు సాధించి జిల్లా ర్యాంకు నిలిచాడు గాంధీ తల్లిదండ్రులు రెక్కడితే డొక్కాడని నిరుపేద వ్యవసాయ కుటుంబం నుండి జన్మించిన తన కుమారుడు గాంధీని తల్లిదండ్రులు వ్యవసాయ కూలీ కూలి పనులు చేస్తూ వచ్చే ఆదాయంలో కుటుంబాన్ని పోషించడమే కాకుండా తమ కుమారుడిని ఉన్నత చదువుల లక్ష్యంతో చదివించే ఉద్దేశంతో కష్టపడి పని చేస్తూ తమ కుమారుడిని ఉన్నత చదువులు చదివించి అతని భవిష్యత్తు తీర్చిదిద్దేందుకు కష్టపడుతున్నామని వారు తెలిపారు గాంధీ సాధారణ కుటుంబంలో జన్మించి అంచెలంచెలుగా తన విద్యాభ్యాసాన్ని పెంచుకుంటూ తెట్టెలపాడు గ్రామ ప్రజలు గర్వపడే విధంగా జిల్లా స్థాయిలోనే ర్యాంకు సాధించాడు జీవనం కొనసాగిస్తూ. తన కొడుకు ఉన్నత చదువుల కోసం అహర్నిశలు శ్రమించారు. గాంధీ ని ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు తెట్టెలపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివించ గా ఇంటర్మీడియట్ ఖమ్మం నగరంలో ఎస్ ఆర్ కళాశాలలో ఎంపీసీ గ్రూప్ ఎంచుకొని చదివి జిల్లాస్థాయి ర్యాంక్ సాధించాడు తల్లిదండ్రులు గాంధీ ఉన్నత చదువుల కోసం తన రెక్కల కష్టాన్ని నమ్ముకుని తన కొడుకుని చదివించాడు.. సామాన్య కుటుంబానికి చెందిన గాంధీ తన తల్లిదండ్రుల కలలను నిజం చేసేందుకు తన విద్యాభ్యాసాన్ని చాలా పట్టుదలగా కొనసాగిస్తూ. మనమందరం గర్వపడే విధంగా ర ఇలాంటి విజయాలు ఎన్నో సాధిస్తూ భవిష్యత్తులో ఇంకా ఎన్నో విజయాలు అందుకుంటూ.. మంచి స్థాయికి ఎదగాలని గాంధీ తల్లిదండ్రులు కోరుకుంటున్నారు గాంధీ కి వివిధ రాజకీయ నాయకులు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు.

# స్వామినాథన్ సిఫార్సుల మేరకు మద్దతు ధర కల్పించాలి

### తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నున్నా నాగేశ్వరరావు.

### రైతాంగ హక్కుల పరిరక్షణకు సమరశీల ఉద్యమాలు

### తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు.



**వైరా ఏప్రిల్ 17 (మనం న్యూస్):** స్వామినాథన్ సిఫార్సుల మేరకు మద్దతు ధర కల్పించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నున్నా నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం వైరా మున్సిపాలిటీ లోని దిద్దుపూడి లో కామ్రేడ్ సంక్రాంతి మధుసూదన్ రావు నగరంలో కొత్తా నాగయ్య, కొరిన్ని రామయ్య ప్రాంగణం లో తెలంగాణ రైతు సంఘం వైరా డివిజన్ మహసభ జరిగింది. మహాసభ ప్రారంభ సూచికగా కొత్త సీతారామయ్య రైతు సంఘం జెండాను ఎగురవేశారు. అనంతరం కొప్పుల కృష్ణయ్య, దుగ్గి కృష్ణ, మల్లెంపాటి రామారావు అధ్యక్షతన జరిగిన సభలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ భారత దేశాన్ని హిందూ రాజ్యంగా మార్చేందుకు మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం డీలిమిటేషన్ బిల్లు తీసుకొచ్చిందని, 2026 జనగణన లెక్కల తర్వాత చేయాల్సిన డీలిమిటేషన్ ను హడావిడిగా చేయడంలో బీజేపీ కుట్ర కోణం దాగుందని ఆయన అన్నారు. హిందూ రాజ్యం, వన్ ఎలక్షన్-వన్ నేషన్, డీలిమిటేషన్ మొదలగు ప్రమాదకర చర్యలకు బిజెపి ప్రభుత్వం చెపట్టిందని, దక్షిణాది రాష్ట్రాల ప్రాముఖ్యతను తగ్గించి రాజకీయంగా లబ్ధి పొందాలని బిజెపి ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. ఉత్తర, దక్షిణ రాష్ట్రాల మధ్య అసమానతలను పెంచే విధంగా వ్యవహరిస్తోందని, ఇది సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ల పేరుతో డీలిమిటేషన్ బిల్లును తెచ్చేందుకు బీజేపీ చేస్తున్న ప్రయత్నాలను, డీలిమిటేషన్ బిల్లు కోసం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. సామ్రాజ్యవాద కాంక్షతో యుద్ధాలు చేస్తున్న అమెరికాకు మోడీ మద్దతు ఇస్తున్నారని, చమురు నిల్వల దోపిడీ కోసం ఇరాన్ పై అమెరికా యుద్ధం చేస్తున్నా మోడీ నోరు మెదపడం లేదని విమర్శించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా రైతుల జీవితాల్లో ఆశించిన మార్పు రాలేదన్నారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధరల చట్టం చేయడానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్న కాంగ్రెస్ హామీ నెరవేరలేదన్నారు. పైగా కేంద్ర ప్రభుత్వం పంటల కొనుగోలు యాప్, యూరియా అమ్మకం యాప్ తెచ్చినా పట్టించుకోవడం లేదని విమర్శించారు. పండించిన ప్రతి గింజకూ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు మద్దతు ధర కల్పించేలా పోరాటాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. రైతులకు పూర్తిస్థాయి రుణమాఫీ అమలు కాకపోవడంతో బ్యాంకుల కుల వేధింపులు పెరిగిపోతున్నాయని చెప్పారు. సీతారామ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి 21 ఏళ్లు గడుస్తున్న నిర్మాణం పూర్తి చేయకపోవడం సిగ్గు చేటు అని, వెంటనే సీతారామ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలి, నిర్వాసితులకు పూర్తి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ భారతదేశంలో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సంక్షోభంపైన, రైతాంగ హక్కుల పరిరక్షణకు, రైతులు, వ్యవసాయాన్ని రక్షించుకోవడానికి అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. ప్రకృతి వైపరీత్యాలు ఒకవైపు, పాలకుల నిర్లక్ష్యం మరోవైపు రైతన్నను అప్పుల ఊబిలోకి నెడుతున్నాయని, మొక్కజొన్న, వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వలన రైతులు క్వింటాకు 600 నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోడు సాగుదారులకు హక్కు పత్రాల పంపిణీలో జాప్యంతో అటవీ అధికారుల వేధింపులు ఎక్కువయ్యాయని చెప్పారు. పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అసలైన సాగుదారులైన కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ఆరుగాలం కష్టించి పండించిన పంటలకు తగిన గిట్టుబాటు ధరలు చెల్లించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాతకు న్యాయం జరగాలంటే పండించిన ప్రతి గింజకూ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు మద్దతు ధర కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. విత్తన చట్టం, విద్యుత్ సంస్కరణలతో వ్యవసాయంలో విదేశీ సంస్థల పెత్తనం, ప్రైవేట్ విద్యుత్ సంస్థల ఆధిపత్యం పెరుగుతుందని అన్నారు. ప్రతి గ్రామంలో మొక్కజొన్న, వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఎటువంటి నిబంధనలు లేకుండా కొనుగోలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రం, రైతు సంఘం సీనియర్ నాయకులు వింజం నాగభూషణం, తాళ్ళపల్లి కృష్ణ, సిఐటియూ జిల్లా నాయకులు సుంకర సుధాకర్, కౌన్సిలర్లు నల్లమోతు శైలజ, కిన్నెర కృష్ణ, ఏరువ నరసింహారావు, మాచర్ల నాగభూషణం, కొత్త వెంకటేశ్వరరావు, అమర్లపూడి మరియమ్మ, కొత్త నాగేశ్వరరావు, అబ్బురి సైదులు, కొత్త రమణ, దామినేని మన్మధరావు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రైతు సంఘం వైరా డివిజన్ కమిటీ ఎన్నిక

### డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులుగా తాళ్లపల్లి కృష్ణ, దుగ్గి కృష్ణ



**వైరా, ఏప్రిల్ 17 (మనం న్యూస్) :** వైరా మున్సిపాలిటీలోని దిద్దుపూడి లో కామ్రేడ్ సంక్రాంతి మధుసూదన్ రావు నగరంలోని కొత్తా నాగయ్య, కొరిన్ని రామయ్య ప్రాంగణం నందు శుక్రవారం తెలంగాణ రైతు సంఘం వైరా డివిజన్ మహసభ జరిగింది. ఈ మహాసభలో తెలంగాణ రైతు సంఘం వైరా డివిజన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ రైతు సంఘం వైరా డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులుగా తాళ్లపల్లి కృష్ణ, దుగ్గి కృష్ణ ఎన్నికయ్యారు. డివిజన్ ఫ్యాక్షన్ కమిటీ సభ్యులుగా దొడ్డపనేని కృష్ణార్జునరావు, వింజం నాగభూషణం, వజ్జా రామారావు, దొంతెబోయిన నాగేశ్వరరావు, బొంతు సమత, భూక్యా వీరభద్రం, కిలారు శ్రీనివాసరావు, కొంగర సుధాకర్ ఎన్నికైనారు. డివిజన్ కమిటీ సభ్యులుగా కొప్పుల కృష్ణయ్య, చింతనిప్పు నరసింహారావు, చెరుకుమల్లి రాధా, గుడ్ల వెంకటేశ్వరరావు, భుక్యా లక్ష్మణ్, జి.సత్యనారాయణ రెడ్డి, సకినాల శ్రీను, ముళ్ల ఏకాంబరం, శీలం వెంకటరెడ్డి, చిత్తారు నాగరాజు, మల్లెంపాటి రామారావు, సంక్రాంతి పురుషోత్తం, అజ్మీర శోభన్ నాయక్, వెంకటాచారి ఎన్నికైనారు. మహాసభ ప్రారంభ సూచికగా కొత్త సీతారామయ్య రైతు సంఘం జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భుక్యా వీరభద్రం, సిఐటియు జిల్లా నాయకులు సుంకర సుధాకర్, రైతు సంఘం నాయకులు చెరుకుమల్లి కుటుంబరావు, బాణాల శ్రీనివాసరావు, సోషల్ మీడియా వైరా డివిజన్ కన్వీనర్ గుడిమెట్ల మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం



# వైరా

వైరా - కారేపల్లి - కొణిజర్ల - ఏన్కూరు - జూలూరుపాడు

## విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించాలి

### అదనపు కలెక్టర్ శ్రీజ

### తెలంగాణ పబ్లిక్ స్కూల్ పనులు పరిశీలన



**ఏన్కూరు, ఏప్రిల్ 17 (మనం న్యూస్) :** వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ప్రత్యేక చొరవతో ఏన్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ లో విద్యనభ్యసించే విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు వసతులు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ ఆదేశించారు. ఏన్కూరులో ఏర్పాటు చేస్తున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలను శుక్రవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులను, పరిసరాలను పరిశీలించారు. పాఠశాలలో జరుగుతున్న పనులను మండల విద్యాశాఖ అధికారి నాగిరెడ్డి, పంచాయతీరాజ్ డీఈ కరుణాకర్ రెడ్డి, ఏఈ సూర్యనారాయణలను అడిగి తెలుసుకున్నారు. ఇతర సమస్యలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాసవిని అడిగి తెలుసుకున్నారు. గిరిజన ప్రాంతం కావడంతో విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లి విద్యాభ్యాసం చేయడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. స్థానిక విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రత్యేక శ్రద్ధతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణంలోని దుకాణాల అద్దెలను సక్రమంగా వసూలు చేయాలని స్థానికులు అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీఓ తుమ్మలపల్లి కృష్ణ, స్థానిక అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి: టిజిఈజెఏసి



**ఏన్కూరు, ఏప్రిల్ 17 (మనం న్యూస్) :** దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరుతూ.. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కు తెలంగాణ ఉద్యోగుల ఐక్య కార్యచరణ కమిటీ(టీజీఈజేఏసీ) సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జిలతో ఉద్యోగులు నిరసన తెలిపారు. అనంతరం టీజీఈజేఏసీ జిల్లా నాయకలు డిఎస్.నాగేశ్వరరావు, టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మూడ్ పుల్లయ్య, బి.రాంచంద్, టీపీటీఎఫ్ నాయకులు వెంకటప్పయ్య, పీఆర్టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.గోపి, బత్తుల వెంకటేశ్వర్లు, టీటీఎఫ్ నాయకులు హత్తీరాం మాట్లాడుతూ.. పీఆర్సీ కమిషన్ రిపోర్ట్ తెప్పించి జూన్ 2 లోపు అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, ఉద్యోగుల, పెన్షనర్ల ఆరోగ్య కార్డుల మంజూరు చేయాలని, కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 2004 కంటే ముందు నోటిఫికేషన్ ద్వారా నియమితులైన ఉద్యోగులకు వెంటనే పాత పెన్షన్ స్కీం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, మిగిలిన దీర్ఘకాలికంగా ఉన్న 64 అంశాలలో పెండింగ్ లో ఉన్న వాటిని సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజీజేఏసీ నాయకులు బి.నాగేశ్వరరావు, ఆవుల నరసయ్య, రమేష్, సేవియా, రామకృష్ణ, పి.శ్రీనివాస్, బి.సింగ్యా, జె.నాగేశ్వరరావు, వి.రమేష్, హర్యానాయక్ పాల్గొన్నారు.

# న్యూ లిటిల్ ఫ్లవర్ సమీపంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయొద్దు

### మున్సిపల్ చైర్ పర్సన్ కు వినతిపత్రం అందజేసిన యాజమాన్యం



**వైరా, ఏప్రిల్ 17 (మనం న్యూస్) :** న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాల సమీపాన డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయొద్దని ఆ పాఠశాల నిర్వాహకులు మున్సిపల్ చైర్మన్ పర్సన్ కాపా చంద్రకళ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల కరస్పాండెంట్ భూమేష్ మాట్లాడుతూ వైరా మున్సిపాలిటి 15వ వార్డులో డంపింగ్ యార్డు ఏర్పాటు కు ప్రభుత్వం తలపెట్టిన పనులను నిలిపివేయాలని కోరారు. గత పది సంవత్సరాలుగా ప్రతి ఏటా దాదాపు 1600 మంది విద్యార్థులకు తగ్గకుండా నిరంతరాయంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అభ్యసిస్తున్నారని, ఈ డంపింగ్ యార్డు ఏర్పాటు అనే విషయం ఇటు పాఠశాల యాజమాన్యానికి పిల్లలను చాల ఆందోళనకు గురిచేయటమే కాకుండా. పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ఈ వ్యర్థాల నుండి వెలువడే ఉద్గారాలు విషపూరితమైన బ్యాక్టీరియలను, వైరస్ లను విడుదల చేస్తాయని, వాటి వలన పిల్లల ఆరోగ్యానికి పెను ప్రమాదం పొంచి ఉన్నదని, కాలుష్యమైన వాయువులను పీల్చడం వలన పిల్లలకు దీర్ఘకాలిక శ్వాసకోస వ్యాదులు, హానికరమైన క్యాన్సర్ కణాలు పిల్లల శరీరంలోకి ప్రవేశించడానికి అవకాశం ఉందన్నారు. ప్రమాదకరమైన డంపింగ్ యార్డ్ ను పాఠశాలకు అతి సమీపంగా (300 మీటర్ల) దూరంలో ఏర్పాటు చేయొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ కుర్రా సుమన్ , లగడపాటి ప్రభాకర్ రావు ,పాఠశాల ప్రిన్సిపల్ షాజీమాథ్యూ, ఏ ఓ నరసింహారావు ఉపాధ్యాయులు విధ్యార్థులు పాల్గోన్నారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం



# మధిర

మధిర - ఎర్రుపాలెం - బోనకల్- చింతకాని - ముదిగొండ

## ట్రాక్టర్ బోల్తా : ఒక మహిళ మృతి పలువురికి తీవ్ర గాయాలు

**మధిర, ఏప్రిల్ 17 (మనం న్యూస్) :** తెలంగాణ సరిహద్దు ప్రాంతం మడుపల్లి తాళ్లూరు మధ్యలో కూలీలతో వస్తున్న ట్రాక్టర్ బోల్తా పడిన ప్రమాదంలో మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడపల్లి గ్రామానికి చెందిన మహిళ మృతి చెందగా పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. ట్రాక్టర్లో 20 మంది కూలీల ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రమాదంలో వేల్పుల అన్నపూర్ణమ్మ అనే మహిళ మృతి..10 మందికి గాయాలు అవ్వడంతోక్షతగాత్రులను మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న టౌన్ సిఐ రమేష్ హటావోటిన సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను పరిశీలించారు.



## ఆంధ్రా నుండి అక్రమ ఇసుక రవాణా
### పోలీసులు దాడి : రెండు లారీలు సీజ్

**ముదిగొండ ఏప్రిల్ 17(మనం న్యూస్):** శుక్రవారం తెల్లవారుజామున ఆంధ్ర ప్రాంతం నుండి ఖమ్మం జిల్లాలోకి అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్నదనే సమాచారంతో, ముదిగొండ పోలీస్ స్టేషన్ పరిశీలకులు ఓ.మురళి ఆదేశాల మేరకు ఉప పోలీస్ సిబ్బంది ఎస్. శ్రీనివాసరావు మరియు ఇతర సిబ్బంది కలిసి వల్లభి వ్యవసాయ మార్కెట్ తనిఖీ కేంద్రం వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా రెండు లారీలలో అక్రమంగా ఇసుకను తెలంగాణ రాష్ట్రానికి తరలిస్తున్నట్లు గుర్తించారు.దీంతో రెండు ఇసుక లోడుతో ఉన్న లారీలను స్వాధీనం చేసుకుని, ఇద్దరు డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నారు.ఈ ఘటనకు సంబంధించి లారీ యజమానులు షేక్ జనిమియా, పటాన్ యాకూబ్ పాషా, ఆంధ్ర ప్రాంతం నుండి ఇసుక సరఫరా చేస్తున్న నిర్వాహకురాలు మీరా, అలాగే ఖమ్మానికి చెందిన భాను సహా మొత్తం ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేయబడింది.నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణా చేసినట్లయితే సంబంధిత వ్యక్తులపై నిర్బంధ చట్టం కింద కేసులు నమోదు చేస్తామని పరిశీలకులు ఓ. మురళి అక్రమ ఇసుక రవాణాదారులను హెచ్చరించారు.



## వల్లాపురం మల్లికార్జున ఆలయానికి పునరుజ్జీవం
### ఆలయ పునర్నిర్మాణానికి ఎస్డీఎఫ్ నుండి 3.24 కోట్లు నిధులు
### భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు

**ముదిగొండ ఏప్రిల్ 17 (మనం న్యూస్) :** ముదిగొండ మండలం వల్లాపురం గ్రామంలోని పురాతన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణానికి ఎస్డీఎఫ్ నిధుల నుంచి రూ. 3.24 కోట్లు కేటాయించడంపై స్థానిక భక్తులు, కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలిపారు.పురాతన ఆలయానికి నిధులు కేటాయించడం ద్వారా భక్తులకు మెరుగైన సదుపాయాలు కలుగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామస్థులు, పాల్గొన్నారు.



## కదం తొక్కిన ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్‌లు

### పిఆర్సి, పెండింగ్ డి ఎ లు, పెండింగ్ బిల్లుల విడుదల, సిపిఎస్ రద్దు

### హెల్త్ కార్డ్స్ పెండింగ్ సమస్యల పరిష్కారానికై తెలంగాణ ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర వ్యాప్త నిరసనలకు పిలుపు






**మధిర టౌన్, ఏప్రిల్17 (మనం న్యూస్)** మధిర మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరై అనంతరం మధిర తహఅనంతరంర్ కార్యాలయం ముందు నిరసన చేపట్టి తాహాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ లు ,ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా టీజీఈ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా టీజీ ఈ జెఎసి మధిర ఆధ్వర్యంలో మధిర మండల వ్యాప్తంగా ఉద్యోగులు ఉపాధ్యాయులు అందరూ శుక్రవారం నల్ల బ్యాడ్జీలతో విధులుకు హాజరై వందలాదిమంది ఉద్యోగులు ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన సమయానికి మధిర తహసిల్దార్ కార్యాలయానికి చేరుకొని పెద్ద ఎత్తున నిరసన చేపట్టి మధిర తహశీల్దార్ ఆర్ రాంబాబుకి వినతిపత్రం అందజేశారు. టీఎన్జీవో మధిర మండల అధ్యక్షులు గుర్రం శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టీజీ ఈ జెఎసి నాయకులు ఆర్ బ్రహ్మ రెడ్డి , బి నాగరాజు, వై కోటా రెడ్డి, టి సుబ్బారావు, మీరాఖాన్, అబ్రహం, బాజీ సైదులు, వినోద్ మాట్లాడుతూ ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్స్ కు సంబంధించి ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలు అన్ని గత రెండు సంవత్సరముల నుండి ప్రభుత్వానికి ఎన్నిసార్లు ప్రాతినిధ్యం చేసిన గాని ఉపయోగం లేకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ కార్మిక సంఘాలన్నీ కలిసికట్టుగా ఏకతాటిపైకి వచ్చి తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనకు దిగాయని ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగుల ఉపాధ్యాయులు పట్ల సాచివేత ధోరణి అవలంబించకుండా జూన్ 2 లోగా పిఆర్సి ని ప్రకటించాలని పెండింగ్ డిఎలు విడుదల చేయాలని నెలరోజుల్లోగా హెల్త్ కార్డ్స్ మంజూరు చేయాలని పెన్షనర్స్ బకాయిలను ఉద్యోగ ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని, పిఆర్సి ను రద్దు చేయాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం తాను ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని ఉద్యోగులు ఉపాధ్యాయ, పెన్షనర్స్ పెండింగ్ సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఆందోళనలను ఉధృతం చేస్తామని పేర్కొన్నారు లిఈ కార్యక్రమం లో టీఎన్జీవో, పిఆర్టియు యుటిఎఫ్, టిపిటిఎఫ్, ఎస్ టి ఎఫ్, టిపిపి ఆర్ఎ, టీఎస్ జిఆర్ఎ, జిపిఓ నాయకులు జి రజనీకాంత్, ఎల్ నాగేశ్వరరావు ఈ వీరయ్య, సిహెచ్ సత్యనారాయణ రెడ్డి , పిసుధాకర్ బి సత్యజిత్ టి సాంబయ్య,రామ బ్రహ్మచారి, వివిధ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## ప్రతి విద్యార్థి చదవాలి: కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ముదిగొండ, ఏప్రిల్–17 (మనం న్యూస్) :** ముదిగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన "ఎవ్రీ చైల్డ్ రీడ్స్ సెలబ్రేషన్స్" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి, విద్యార్థుల పఠన నైపుణ్యాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదవడం ఒక ప్రాథమిక నైపుణ్యమని, అది రాయడం, మాట్లాడడం వంటి సామర్థ్యాలకు పునాది అవుతుందని అన్నారు. "ఎవ్రీ చైల్డ్ రీడ్స్" కార్యక్రమం ద్వారా సుమారు 29 వేల మంది విద్యార్థులు పఠన నైపుణ్యాలు సాధించారని తెలిపారు.ప్రారంభంలో 12–13 శాతం మాత్రమే వాక్యాలు చదవగలిగితే, ప్రస్తుతం అది 84 శాతానికి పెరగడం ఉపాధ్యాయుల కృషి ఫలితమని అభినందించారు.మిగిలిన విద్యార్థులు కూడా త్వరగా పఠన నైపుణ్యాలు సాధించేలా కృషి చేయాలని సూచిస్తూ, ఇండిపెండెన్స్ డే నాటికి 100 శాతం లక్ష్యం సాధించాలని తెలిపారు. చదవడం మాత్రమే కాకుండా అర్థం చేసుకోవడం, ప్రవాహంగా చదవడం కూడా సమానంగా ముఖ్యమని చెప్పారు.తరువాత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, పరిషత్ అధికారులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## మధిర రివర్ ఫ్రంట్ అభివృద్ధికి 9 కోట్లు మంజూరు

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలిపిన మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాదం

**మధిర టౌన్, ఏప్రిల్ 17 (మనం న్యూస్) :** మధిర పట్టణ అభివృద్ధి దిశగా మరో ముఖ్యమైన అడుగు పడింది. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషితో మధిర రివర్ ఫ్రంట్ అభివృద్ధి మరియు సుందరీకరణ పనుల కోసం రూ 9 కోట్లు మంజూరు చేశారు. వైరా నది కరకట్ట పక్కన ఈ ప్రాజెక్టు అమలు ద్వారా మధిర పట్టణానికి కొత్త అందం రావడంతో పాటు ప్రజలకు విశ్రాంతి, వినోదం కోసం ఆధునిక సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. అదేవిధంగా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతూ, పర్యాటక అభివృద్ధికి కూడా ఈ ప్రాజెక్టు కీలకంగా మారుతుందని చైర్పర్సన్ అన్నారు. ఈ సందర్భంగా మధిర అభివృద్ధి పట్ల నిరంతరం కృషి చేస్తున్న భట్టి విక్రమార్క కి మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాదం కృతజ్ఞతలు తెలియజేసినారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా బుక్ ఎగ్జిబిషన్

**మధిర, ఏప్రిల్ 17 (మనం న్యూస్) :** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుక్ ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించబడింది. విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించేందుకు, వివిధ విభాగాలకు సంబంధించిన విజ్ఞానాన్ని అందించేందుకు ఈ పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఈ ఎగ్జిబిషన్‌లో సాహిత్యం, విజ్ఞానం, సాంకేతికత, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు తదితర విభాగాలకు చెందిన అనేక పుస్తకాలు ప్రదర్శించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డా. ఎం. రవీంద్రా రెడ్డి గారు ప్రారంభించి, పుస్తకాల ప్రాముఖ్యతపై మాట్లాడారు. "పుస్తకాలు మనకు జ్ఞానాన్ని అందించడమే కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయి" అని ఆయన తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ మేడం కూడా విద్యార్థులు ఎక్కువగా పుస్తకాలను చదవాలని, అవి వారి భవిష్యత్తుకు బలమైన పునాది అవుతాయని సూచించారు. విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ బుక్ ఎగ్జిబిషన్‌ను సందర్శించి, తమకు అవసరమైన పుస్తకాలపై ఆసక్తి చూపారు. అధ్యాపకులు విద్యార్థులకు పుస్తకాల ఎంపికలో మార్గనిర్దేశం చేసి, చదువుపై ఆసక్తిని పెంపొందించేలా ప్రోత్సహించారు. అధ్యాపకేతర సిబ్బంది కూడా కార్యక్రమం నిర్వహణలో తమ వంతు సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. ఎస్ ఇందిర, డా. పి. సుజాత , డా. కే. రామకృష్ణ ,డా.వి నాగరాజు, పి శ్రీనివాస్, పి.లక్ష్మి నారాయణ, పి మాధురి, ఎస్.హారిక, కే.వెంకటేష్, షేక్ ఇమ్రాన్,ఎస్. జ్యోతి మరియు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజల కష్టసుఖాల్లో తోడుగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

## మున్సిపాలిటీలో సుడిగాలి పర్యటన

### పలు కుటుంబాలకు పరామర్శ, బాధితులకు ఓదార్పు



**సత్తుపల్లి టౌన్ ఏప్రిల్ 17 (మనం న్యూస్) :** సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు లిలి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ లిలిశుక్రవారం సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో విస్తృతంగా పర్యటించారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా ఒక పక్క ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటూనే, మరోపక్క నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ పరామర్శలు కొనసాగించారు. 4వ వార్డు కాకర్లపల్లి రోడ్డులో ఇటీవల పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు లిచల్లగుల్ల అప్పారావు నిలి వారి నివాసంలో కలిసి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణంలోని వివిధ వార్డులలో ఇటీవల మరణించిన పలువురు ప్రముఖుల కార్యకర్తల కుటుంబాలను ఎమ్మెల్యే సందర్శించారు. 4వ వార్డులో మట్టా కృష్ణ , 17వ వార్డులో మోడీది సత్యనారాయణ, 16వ వార్డులో నల్లమోతు సత్యనారాయణ, 23వ వార్డులో రిటైర్డ్ టీచర్ కొల్లు వెంకటేశ్వరరావు , 19వ వార్డులో అక్కిరాజు రాధాకుమారి , 18వ వార్డులో కందుకూరు దుర్గ వెంకట సూర్యనారాయణ, 6వ వార్డులో కొమ్మినేని కృష్ణవేణి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ధైర్యం చెప్పారు. 6వ వార్డులో ప్రమాదానికి గురై కాలు గాయపడిన రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ లాలం రాముని పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ లిరెహన కమల్ పాషాలి, వైస్ చైర్మన్ బొంతు సుమలత, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహరావు, కౌన్సిలర్లు దూదిపాల రాంబాబు, తోట సుజల రాణి, మట్టా ప్రసాద్, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగం సభ్యులు పాల్గొన్నారు. ప్రజల మనిషిగా, వారి ఇంటి ఆడపడుచుగా ప్రతి కష్టంలోనూ వెన్నంటి ఉంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి దయానంద్ పునరుద్ఘాటించారు.

# వైరా నియోజకవర్గ 'సంఘటన్ సృజన్ అభియాన్' సమన్వయకర్తగా కోటూరి మానవతారాయ్ నియామకం



**సత్తుపల్లి టౌన్ ఏప్రిల్ 17 (మనం న్యూస్) :** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లి'సంఘటన్ సృజన్ అభియాన్'లి కార్యక్రమంలో భాగంగా, ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ సమన్వయకర్తగా లి కోటూరి మానవతారాయ్లి నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి లిమీనాక్షి నటరాజన్లి ఆదేశాల మేరకు, టీపీసీసీ అధ్యక్షులు లిబొమ్మ మహేష్ కుమార్ గౌడ్లి ఈ నియామక ఉత్తర్వులను జారీ చేశారు. పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా కోటూరి మానవతారాయ్ ఒక ప్రకటన విడుదల చేస్తూ కీలక వివరాలను వెల్లడించారు: వైరా నియోజకవర్గ పరిధిలోని మండల, పట్టణ, డివిజన్ అధ్యక్షుల నియామకాలను మరో లిమూడు రోజుల్లోలి పూర్తి చేస్తాం. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లినూతి సత్యన్నారాయణ గౌడ్లి పర్యవేక్షణలో, వైరా ఎమ్మెల్యే లిమాలోత్ రాందాస్ నాయక్లి నేతృత్వంలో ఈ ఎంపిక ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరుగుతుంది. కాంగ్రెస్ అధిష్ఠానం నిబంధనల ప్రకారం.. పార్టీలో కనీసం లిమూడు సంవత్సరాలులి క్రియాశీలకంగా పనిచేసిన వారికి మాత్రమే ఈ పదవుల్లో ప్రాధాన్యత ఉంటుంది. పార్టీ పట్ల నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన నాయకులను గుర్తించి, వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దుతామని రాయ్ ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.

# గోల్డెన్ అవర్‌పై అవగాహన

## పాల్గొన్న ఏసిపి వసుంధర యాదవ్



**పెనుబల్లి, ఏప్రిల్ 17(మనం న్యూస్):** అరైవ్ ఆలైవ్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ ఆధ్వర్యంలో వియం బంజారా పోలీస్ స్టేషన్ పరిధిలోని గోల్డెన్ అవర్ రెస్పాన్స్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. వియం బంజారా వైద్య బృందం సమక్షంలో సీపీఆర్, ప్రథమ చికిత్స, అత్యవసర కాల్స్, పీఎం రహత్ నగదు ప్రోత్సాహం, సామాజిక బాధ్యత, గోల్డెన్ అవర్ రెస్పాన్స్ టైమ్ మొదలైన వాటి గురించి వివరించారు.అదేవిదంగా రహదారి భద్రత, హెల్మెట్, సీటుబెల్టు ప్రాధాన్యతపై ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకపోవడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, అతివేగాన్ని నియంత్రించడం ద్వారా సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుందని డ్రైవర్లకు, స్థానిక ప్రజలకు అవగాహనకల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఆర్ ఐ, ఎస్సై వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి, వైద్య సిబ్బంది,గ్రామ ప్రజలు వాహనదారులు పాల్గొన్నారు.

**కల్లూరులో...**

అరైవ్ ఆలైవ్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ పర్యవేక్షణలో ఎస్ఐ హరిత ఆధ్వర్యంలో కల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగాల గ్రామంలో గోల్డెన్ అవర్ రెస్పాన్స్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. కల్లూరు వైద్య బృందం సమక్షంలో సీపీఆర్, ప్రథమ చికిత్స, అత్యవసర కాల్స్, పీఎం రహత్ నగదు ప్రోత్సాహం, సామాజిక బాధ్యత, గోల్డెన్ అవర్ రెస్పాన్స్ టైమ్ మొదలైన వాటి గురించి వివరించారు.అదేవిదంగా రహదారి భద్రత, హెల్మెట్, సీటుబెల్టు ప్రాధాన్యతపై ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకపోవడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, అతివేగాన్ని నియంత్రించడం ద్వారా సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుందని డ్రైవర్లకు, స్థానిక ప్రజలకు అవగాహనకల్పించారు. ఈ కార్యక్రమంలో లింగాల గ్రామ సర్పంచ్ వేణు కృష్ణ, కల్లూరు సిహెచ్సి వైద్య సిబ్బంది,గ్రామ ప్రజలు వాహనదారులు పాల్గొన్నారు.




మనం



# సత్తుపల్లి

సత్తుపల్లి - వేంసూరు - పెనుబల్లి - కల్లూరు - తల్లాడ

# పీహెచ్ డీ పట్టా అందుకున్న దారెల్లి తిమోతి..

## మూడు దశాబ్దాలుగా వివిధ రంగాల్లో అంచెలంచెలుగా ఎదిగిన తిమోతి..



**తల్లాడ, ఏప్రిల్ 17 (మనం న్యూస్) :** ఖమ్మంజిల్లా తల్లాడ మండలం కొత్త వెంకటగిరి క్రాస్ రోడ్డులో నివాసం ఉంటున్న డాక్టరేట్ దారెల్లి తిమోతి పిహెచ్ డీ పట్టా పొందారు. హెన్రీ మార్టిన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైదరాబాద్ రీసెర్చ్ సెంటర్ లో ఆయన పీహెచ్ డీ పూర్తి చేసి పత్రాన్ని అందుకున్నారు. గత మూడు దశాబ్దాలుగా ప్రజలకు పాస్టర్ గా సేవలందిస్తూ అన్ని రంగాల్లో అంచెలంచెలుగా ఎదిగారు. 1994 నుండి 97 వరకు కేరళలో బ్యాచిలర్ ఆఫ్ తీయాలజీ చదువుకొని అనంతరం పాస్టర్ గా రెండు రాష్ట్రాల్లో బోధ చేస్తూ 1999లో మాస్టర్ ఆఫ్ డివినిటి చదువుకొని బైబిల్ జ్ఞానాన్ని అందిపుచ్చుకున్నాడు. గత 2018 నుండి ఆర్చ్ బిషప్ గా ఉన్న ఆయన ప్రస్తుతం పీహెచ్డీ పట్టాను పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రాష్ట్రాల్లో ప్రజలకు సేవా కార్యక్రమాలు అందించానని, పిహెచ్డి పట్టా పొందడం సంతోషంగా ఉందన్నారు.

# మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే రాగమయిని కలిసిన సర్పంచ్ శేషమ్మ..



**తల్లాడ, ఏప్రిల్ 17 (మనం న్యూస్) :** రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ లను తల్లాడ మండలంలోని కుర్నవల్లి సర్పంచ్ ఎక్కిరాల శేషమ్మ కలిశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో నిరుపేదలు ఉన్నారని, వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో పంచాయతీ భవనం ప్రారంభానికి సిద్ధంగా ఉందని ఆ భవనాన్ని ప్రారంభించేందుకు హాజరు కావాలని ఆయనకు విన్నవించారు. స్పందించిన మంత్రి గ్రామంలో అభివృద్ధికి సహకరిస్తానని చెప్పినట్లు సర్పంచ్ విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐలూరి వెంకట కోటారెడ్డి, గంటా వెంకటాచారి తదితరులు ఉన్నారు.

# ముదిగొండ పశువైద్యశాల ఆకస్మిక తనిఖీ

**ముదిగొండ ఏప్రిల్ 17 (మనం న్యూస్) :** ముదిగొండలో రాష్ట్ర పశు వైద్య సమర్థక శాఖ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ సుబ్బారాయుడు ఆకస్మికంగా పశు వైద్యశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి అశోక్‌ను వ్యాక్సినేషన్ కార్యక్రమాల అమలు, పశువులకు అందిస్తున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇందిరా పాల ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించిన ఆయన, పాల ఉత్పత్తికి అవసరమైన పరికరాలు అందుబాటులో ఉన్నాయా అనే విషయాన్ని పరిశీలించారు. అలాగే ఉత్పత్తి ప్రారంభమైన తర్వాత రైతుల నుంచి ఎంతమేరకు పాలు సేకరించగలరో వెలుగు సిబ్బందిని అడిగి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో పీడీ కొండపల్లి శ్రీరామ్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి పురేందర్, అడిషనల్ పీడీ జయశ్రీ, ఎంపీడీవో భాస్కరరావు, ఏపీఎం సత్యనారాయణ, ఏపీఓ రంగనాయకమ్మ, సీసీ అనురాధ, సైదులు తదితరులు పాల్గొన్నారు.



మనం
జనం కోసం అక్షర యజ్ఞం.

# కొత్తగూడెం

కొత్తగూడెం కార్పొరేషన్ - సింగరేణి

## న్యాయమూర్తి ప్రేమలతకి సింగరేణి అధికారుల శుభాకాంక్షలు



**కొత్తగూడెం సింగరేణి, ఏప్రిల్ 17(మనం న్యూస్):** కొత్తగూడెం జిల్లా న్యాయమూర్తిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రేమలతని సింగరేణి కొత్తగూడెం ఏరియాకు చెందిన అధికారులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తికి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఆమె తన పదవీకాలంలో న్యాయ పరిపాలనను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు న్యాయం మరింత చేరువ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జిఎం కోటిరెడ్డి, ఏజీఎం(సివిల్) సి.హెచ్. రామకృష్ణ, భూక్య తావుర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ పుట్టినరోజు శుభాకాంక్షలు



**కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 17 (మనం న్యూస్):** స్థానిక ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ జన్మదినం సందర్భంగా 58వ డివిజన్ కార్పొరేటర్ మహమ్మద్ దావూద్ ఆధ్వర్యంలో ఘనంగా శుభాకాంక్షల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్‌తో పాటు డివిజన్ ప్రజలు సూపరింటెండెంట్‌ను మర్యాదపూర్వకంగా కలిసి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా సూపరింటెండెంట్ శాలువాతో సత్కరించి, పూల బొకేలు అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా పేద ప్రజలకు అందుతున్న వైద్య సేవలను కార్పొరేటర్ మహమ్మద్ దావూద్ కొనియాడారు. ముఖ్యంగా తక్కువ వనరులతోనూ, అధిక రోగులకు నాణ్యమైన వైద్యం అందించడంలో సూపరింటెండెంట్ పాత్ర కీలకమని ప్రశంసించారు. సూపరింటెండెంట్ నాయకత్వంలో ఆసుపత్రి మరింత అభివృద్ధి చెంది, ఆధునిక వైద్య సదుపాయాలతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. అలాగే భవిష్యత్తులో మరిన్ని వైద్య సదుపాయాలు, నిపుణులైన వైద్యులు అందుబాటులోకి రావాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ ఆరోగ్యం, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని 58వ డివిజన్ కార్పొరేటర్ మహమ్మద్ దావూద్ మరియు డివిజన్ వాసులు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ అజీమ్ పాషా, మొహమ్మద్ జాఫర్ పాషా, సయ్యద్ నదీమ్‌తో పాటు డివిజన్ యువకులు, స్థానిక నాయకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ
- రుద్రంపూర్‌లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

**కొత్తగూడెం సింగరేణి, ఏప్రిల్ 17(మనం న్యూస్):** ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ అన్నారు. రుద్రంపూర్‌లోని సింగరేణి ఆర్ సి ఓ ఏ క్లబ్‌లో పోలీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఎస్పీ ఆది నారాయణ, కొత్తగూడెం ఏరియా జీఎం ఎం.షాలెం రాజు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా డీఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి పౌరుడి బాధ్యత అత్యంత కీలకమని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరిగా చేయాలని సూచించారు. జీఎం శాలెం రాజు మాట్లాడుతూ రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం సమాజ అభివృద్ధికి అవసరమని ప్రతి వ్యక్తి బాధ్యతాయుతంగా ప్రవర్తించడం ద్వారా భద్రతా ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించి ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు.కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించిన పోలీస్ శాఖ అధికారులను ముఖ్యఅతిథులు అభినందించారు. ఈ కార్యక్రమంలో 2 టౌన్ సీఐ ప్రతాప్, ట్రాఫిక్





ఎస్సై ప్రవీణ్ కుమార్, రుద్రంపూర్ సర్పంచ్ బానోత్ కేస్లీ ఇతర అధికారులు, ఆటో డ్రైవర్లు, పాఠశాల విద్యార్థులు, అప్రెంటిస్ వారు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం రాష్ట్ర మహాసభల ఏర్పాట్లను పరిశీలించిన ఎఐకెయస్ రాష్ట్ర నేత జూలకంటి రంగారెడ్డి

**కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 17 (మనం న్యూస్ )**
తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మూడవ మహాసభలు ఏప్రిల్ 23 24 25 తేదీల్లో కొత్తగూడెం పట్టణంలో జరుగుతున్నాయి. మహాసభల ఏర్పాట్లను తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అఖిల భారత కిసాన్ సభ నాయకులు మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు పరిశీలించారు .రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్న కొత్తగూడెం క్లబ్ లో ప్రారంభ సభ వేదికను, సభప్రాంగనాన్ని, ప్రతినిధుల మహాసభ హాల్ న్న, భోజన ఏర్పాట్లకు సంబంధించిన హాల్ ను నాయకులు పరిశీలించారు. రాష్ట్ర వ్యాప్తంగా 1000 మంది ప్రతినిధులు పాల్గొంటున్న రాష్ట్ర మహాసభలకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా రైతు సంఘం నాయకులకు, ఆహ్వాన సంఘం నాయకులకు సూచించారు. వేసవి తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రతినిధులకు ,ప్రారంభ సభకు హాజరయ్యే వేలాది మంది రైతులకు అన్ని విధాలుగా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని నాయకులు సూచించారు. మహాసభల జయప్రధానికి జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ప్రచారం ఇతర ఏర్పాట్ల గురించి జిల్లా నాయకత్వం



నుంచి వివరాల అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఆహ్వాన సంఘం నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆహ్వాన సంఘం నాయకులు అన్నవరపు కనకయ్య ఏజే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మాచారి లిక్కి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ నాయకులు నాగకృష్ణ సతీష్ తదితరులు పాల్గొన్నారు

## రైతు మహాసభలో ప్రభుత్వంపై ఘాటు విమర్శలు

- గిట్టుబాటు ధరల్లో విఫలం
- ప్రభుత్వంపై ఆరోపణలు
- పోడు రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలి
- రైతు సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం

**పాల్వంచ, ఏప్రిల్ 17(మనం న్యూస్):** మండల పరిది పెద్దమ్మ గుడి ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో రైతు సంఘం ఆధ్వర్యంలో మహాసభలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నేతలు అన్నవరపు కనకయ్య, జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు ఏజే రమేష్ లు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుర్తించారు. రైతులు దేశానికి వెన్నెముకని చెప్పుకుంటూ.. అదే రైతులను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు. అరుగాలం కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. పోడు రైతులకు హక్కు పత్రాలు ఇవ్వడంలో జాప్యం చేయడం అన్యాయమన్నారు. ఇది రైతుల జీవన హక్కులను హరించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం మాటలకే పరిమితమైందని పేర్కొన్నారు. ఇకపై ఈ నిర్లక్ష్యాన్ని సహించబోమని హెచ్చరించారు. రైతు సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. మహాసభలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రైతు హక్కుల సాధన కోసం సమగ్ర పోరాటానికి కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయడంతో పాటు రైతుల ఐక్యతతో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐలు నేత జల సూత్రం శివరాం ప్రసాద్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



మనం
జనం కోసం అక్షర యజ్ఞం.



# కొత్తగూడెం నియోజకవర్గం

కొత్తగూడెం కార్పొరేషన్ - చుంచుపల్లి - లక్ష్మీదేవిపల్లి - సుజాతనగర్

# నిప్పుల కొలిమి...

- మండుతున్న ఎండలు
- కొత్తగూడెంలో 40 డిగ్రీలు దాటిన పగటి ఉష్ణోగ్రత
- ఉక్కపోతతో జనం ముక్కిరిబిక్కిరి
- శీతల పానీయాలకు పెరిగిన డిమాండ్



**లక్ష్మీదేవిపల్లి ఏప్రిల్ 17 (మనంన్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం నిప్పుల కొలిమిలా మారింది. రోజురోజుకు భానుడు తన ఉగ్రరూపాన్ని ప్రదర్శిస్తున్నాడు. మండే నిప్పుల కొలిమిని తలపిస్తూ పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు మించి ఉండడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఉదయం 7 గంటల నుండి ఎండ వేడిమి ఎక్కువగా ఉండటంతో పాటు ఉక్కపోత కూడా ఉండడంతో చిరు వ్యాపారులు, పాదచారులు, వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. వాతావరణంలో తెమశాతం తగ్గిపోవడంతో వేడిగాలులు వీస్తున్నాయని, ఈ ఎండ వేడిమి కి తట్టుకోలేకపోతున్నామంటూ జనం గగ్గోలు పెడుతున్నారు. గత రెండు మూడు రోజులుగా కొత్తగూడెంలో ఉష్ణోగ్రతల్లో మరింత మార్పు వచ్చింది. పగటి ఉష్ణోగ్రతలు గరిష్టంగా 40 డిగ్రీలు కాగా కనిష్టంగా 27 డిగ్రీలు ఉండడంతో సాయంత్రం 6 గంటల వరకు జనం అల్లాడిపోతున్నారు.

**కొత్తగూడెంలో 40 డిగ్రీలు దాటిన పగటి ఉష్ణోగ్రత**

సూర్యుడు కన్నెర్ర చేసి ప్రజలపై తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడేమో అన్నట్లుగా ఎండలు దంచి కొడుతున్నాయి. సాధారణ ఉష్ణోగ్రతల కంటే బొగ్గు గనుల ప్రాంతాలైన కొత్తగూడెం, ఎల్లందు, మణుగూరు ఏరియాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ప్రజలు చెట్లనీడను ఆశ్రయిస్తున్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు షాపుల వద్ద గిరాకీలు లేక వ్యాపారస్తులు తమ షాపులను మూసివేస్తున్నట్లు తెలుస్తోంది. ఉష్ణోగ్రతలు మరి తీవ్రంగా ఉండడంతో చిన్నపిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు నానా తంటాలు పడుతున్నాట్టు తెలుస్తోంది . చాలావరకు ఈ వేసవి కాలంలో వివాహ వేడుకలకు వెళ్ళిందుకు కూడా జనం జంకుతున్నట్లు తెలుస్తోంది. దూర ప్రయాణాలు చేసే వారు కూడా రాత్రి సమయంలోనే ప్రయాణాలు చేసేందుకు ఇష్టపడుతున్నారు. ఎండ తీవ్రత మరి ఎక్కువగా ఉండటంతో ప్రజలు శీతల పానీయాల వద్ద క్యూకడుతున్నట్లు తెలుస్తోంది.

# పకడ్బందీగా ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు నిర్వహించాలి

– డీఈఓ నాగలక్ష్మి





**లక్ష్మీదేవిపల్లి ఏప్రిల్ 17 (మనంన్యూస్):** ఈనెల 20వ తేదీ నుంచి జరగనున్న సార్వత్రిక 10, ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని నాగలక్ష్మి సూచించారు. బాబు క్యాంప్ హైస్కూల్లో శు క్రవారం పరీక్ష సూపర్ ఇంటెండెంట్ లు డిపార్ట్మెంటల్ అధికారులు హెడ్ క్వార్టర్ మండల విద్యాధికారులతో ఏర్పాటు చేసిన శిక్షణకు ఆమె హాజరై తగు సూచనలు చేశారు. జిల్లాలో 1045 మంది పదో తరగతి విద్యార్థులు హాజరవుతుండగా, ఇంటర్మీడియట్ కు 1196 మంది హాజరుకారున్నారని చెప్పారు. 10వ తరగతి కోసం ఐదు సెంటర్లు ఇంటర్మీడియట్ కోసం ఐదు సెంటర్లు ఏర్పాటు చేశామని, ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం రెండున్నర గంటల నుండి సాయంత్రం ఐదున్నర గంటల వరకు రెండు పూటలు పరీక్షలు జరుగుతాయని చెప్పారు. విద్యార్థులు వెబ్సైట్ ద్వారా హాల్ టికెట్లు పొందవచ్చని, గుర్తింపు కోసం ఆధార్ కార్డు వెంట తీసుకురావాలని చెప్పారు. పరీక్ష జరిగే రోజు ఒక గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సెల్ ఫోన్లు ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించబడవని చెప్పారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థుల కోసం తాగునీటి సౌకర్యం విద్యుత్ సౌకర్యం తో పాటు టాయిలెట్స్ ఫర్నిచర్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ శిక్షణలో పరీక్షల సహాయ కమిషనర్ మాధవరావు, మండల విద్యాశాఖ అధికారులు నీరజ ,మధురవాణి, లీలా పాల్గొన్నారు.

# నిత్యవసరాల ధరలను వెంటనే నియంత్రించాలి

– వేల్పుల భాస్కర్ డిమాండ్

**సుజాతనగర్, ఏప్రిల్ 17 (మనం న్యూస్) :** రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలను వెంటనే నియంత్రించి, ప్రస్తుత ధరలను తగ్గించాలని మాదిగ ఐక్యవేదిక సుజాతనగర్ మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూనె, చింతపండు, కందిపప్పు, కారం, పసుపు, పిండి దినుసులు వంటి వస్తువుల ధరలు నిరంతరం పెరుగుతుండటంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. గతంతో పోలిస్తే నిత్యవసరాల ధరలు మూడు రెట్లు పెరిగి కుటుంబాలపై భారీ ఆర్థిక భారం మోపుతున్నాయని, జీవన వ్యయం పెరుగుతున్నా ఆదాయం మాత్రం పెరగక ప్రజలు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు సరైన గిట్టుబాటు ధర లభించకపోవడం, మధ్యవర్తులు మరియు కార్పొరేట్ దందా కారణంగా ధరల నియంత్రణ లోపించడం వల్ల భారం చివరకు వినియోగదారులపైనే పడుతోందని పేర్కొన్నారు. గత ఆరు నెలల కాలంలో ధరల పెరుగుదలపై ప్రభుత్వం సమగ్రంగా సమీక్ష చేసి, తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరల కారణంగా సామాన్యులు మూడు పూటలా తిండి కూడా అందుకోలేని దుస్థితి ఏర్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యవసర సరుకుల విక్రయంలో కల్తీకి పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, నాణ్యత నియంత్రణను కట్టుదిట్టం చేయాలని కోరారు. ధరల నియంత్రణ కోసం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి, మార్కెట్ తనిఖీలు పెంచాలని, పేదలకు సబ్సిడీపై సరుకులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. లేకపోతే ఈ సమస్య పెద్ద ఉద్యమంగా మారే అవకాశముందని హెచ్చరించారు.



# పిఆర్టియు తెలంగాణ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా కె.ప్రసాద్ ఎన్నిక



**చుంచుపల్లి,ఏప్రిల్ 16 (మనం న్యూస్):** పిఆర్టియు తెలంగాణ ఉపాధ్యాయుల అత్యవసర సమావేశంలో జిల్లా నూతన అసోసియేట్ అధ్యక్షుడిగా కె. ప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు ఉపాధ్యాయులు, నాయకులు హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు.కె. ప్రసాద్ నిత్యం ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతూ, జిల్లా నాయకత్వానికి అండగా నిలుస్తూ, ప్రతి ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ జిల్లాలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఆయన చూపుతున్న నిబద్ధత అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది.కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుతో సన్నిహితంగా మెలుగుతూ, ఉపాధ్యాయులకు ఏ సమస్య వచ్చినా ఆయన సహకారంతో పరిష్కారం చూపించే విధంగా కృషి చేస్తున్నారు. ఆయన సహృదయత, సేవాభావం ఉపాధ్యాయుల మన్ననలు పొందింది.ఇలాంటి ఉత్తమ వ్యక్తిత్వం కలిగిన కె. ప్రసాద్‌కు అసోసియేట్ అధ్యక్ష పదవి లభించడం ఉపాధ్యాయ లోకానికి గర్వకారణమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఉపాధ్యాయుల హక్కుల సాధనకు, సంక్షేమానికి మరింత కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# దేశద్రోహం కేసును వెంటనే ఎత్తివేయాలి

– సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ డిమాండ్




**దమ్మపేట ఏప్రిల్ 17(మనం న్యూస్) :** దమ్మపేట మండలంలోని జగ్గారం గ్రామంలో సిపిఐ (ఎం ఎల్ ) మాస్ లైన్ పాల్వంచ కమిటీ సమావేశం జరిగింది.సమావేశం అనంతరం పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్ కార్యకర్తలతో మాట్లాడుతూ,కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి అయిన పోటు రంగారావు,మీద కేంద్రలో అధికారంలో వున్నా బి జె పి, ఆర్ ఎస్ ఎస్ ప్రభుత్వం, నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ఎన్ఐఏ పెట్టిన దేశద్రోహం, ఉపా,తదితర కుట్ర కేసుల నోటిస్లు ఇవ్వటాన్ని వెంటనే ఉపసంహరిం చాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐయుకెఎస్జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము, టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి నూపా భాస్కర్ లు పాల్గొని మాట్లాడుతూ ,బి జె పి, ఆర్ ఎస్ ఎస్ కేంద్ర ప్రభుత్వం అధినేతలైన అమిత్ షా,మోడీ లు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల మీద, దేశ సంపదను అదాని, అంబానీ లకు దోచిపె డుతూ,ప్రజల మీద మోపుతున్న దేశద్రోహం,ఉపా,అక్రమ ఆయుధాలు కలిగివున్నారని, ఎటువంటి ఆధారాలు లేకుండా కుట్ర కేసులను పెడుతున్నారని, నోటీసులు ఇస్తున్నారని వారు విమర్శించారు. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నాయకత్వం గానీ,పోటు రంగారా వు కానీ హింసకు వ్యతిరేకమని, చట్టబద్ధ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారనీ,ఇటువంటి ఉద్యమాలను కూడా కేంద్ర ప్రభుత్వం తప్పుడు పద్ధతులలో, దేశద్రోహం, ఉపా, అక్రమ ఆయుధాలు కల్గి ఉన్నాడని లాంటి కుట్ర.పూరితమైన, అక్రమంగా నోటి సులను తక్షణమే ఉపసంహరిం చుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే జిల్లా వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాన్ని చేపడతామని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ డివిజన్ నాయకులు కల్లూరి కిషోర్, కంగాల కల్లయ్య, తొడం దుర్గమ్మ, పోతుగంటి లక్ష్మణ్, కురసం ముత్యాలరావు, వాసం బుచ్చిరాజు, కొరస రామకృష్ణ, కల్లూరి పద్మ కొంద్రు లక్ష్మి, సున్నం వీరస్వామ తదితరులు పాల్గొన్నారు.

మనం



# పాల్వంచ

పాల్వంచ సిటీ - పాల్వంచ మండలం

## పాల్వంచ డివిజన్‌లో ఏసీబీ అధికారుల పునర్విచారణ

- పూర్వ సోదాలపై సమీక్ష
- స్పష్టం చేసిన కార్పొరేషన్ కమిషనర్ సుజాత



**పాల్వంచ, ఏప్రిల్ 17 (మనం న్యూస్):** కొత్తగూడెం నగరపాలక సంస్థ  పరిధి పాల్వంచ డివిజన్‌లో శుక్రవారం ఏసీబీ అధికారులు విచారణ కొనసాగించారు. గతంలో మున్సిపాలిటీలో జరిగిన ఏసీబీ సోదాల నేపథ్యంలో సమీక్ష నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ విషయంపై కొత్తగూడెం కార్పొరేషన్ కమిషనర్ సుజాతను వివరణ కోరగా.. ప్రస్తుతం ఎలాంటి సోదాలు జరగలేదని స్పష్టం చేశారు. గతంలో ఏసీబీ సోదాలకు సంబంధించిన అంశాలపై సమీక్ష (రివ్యూ) నిర్వహించేందుకు మాత్రమే అధికారులు వచ్చారని తెలిపారు. ఆ సమయంలో జరిగిన సోదాలకు సంబంధించి వివరాలు సేకరించారు. సిబ్బందితో చర్చించి, అవసరమైన సమాచారాన్ని రాబట్టారు. అనంతరం ఏసీబీ యంత్రాంగం  వెళ్లిపోయినట్లు కమిషనర్ సుజాత వివరించారు. దీంతో ప్రస్తుతం ఎలాంటి కొత్త సోదాలు జరగలేదని, కేవలం పూర్వ చర్యలపై సమీక్ష మాత్రమే సమీక్ష నిర్వహించారని అధికారులు స్పష్టం చేశారు.

## ప్రజల దాహార్తిని తీర్చేలా చలివేంద్రాలు ఏర్పాటు

- మేయర్ మూడ్ గణేష్ చేతుల మీదుగా ప్రారంభం



**పాల్వంచ, ఏప్రిల్ 17(మనం న్యూస్):** కొత్తగూడెం కార్పొరేషన్ పాల్వంచ 8వ డివిజన్‌లో ఏర్పాటుచేసిన  చలివేంద్రం ను నగరపాలక సంస్థ మేయర్ మూడు గణేష్ శుక్రవారం ప్రారంబించారు. శ్రీ కనకదుర్గ క్యాస్టింగ్, ఇంజనీరింగ్ వర్క్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, కమిషనర్ సుజాత తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. మండుతున్న ఎండల నేపథ్యంలో బాటసారుల దాహార్తి తీర్చడం ఎంతో పుణ్యకార్యమని అన్నారు. ప్రతి సంవత్సరం చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తూ.. ప్రజలకు సేవలందిస్తున్న సంస్థ అధినేత లింగమర్ల కృష్ణారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి మాట్లాడుతూ.. వేసవి రీత్యా ప్రజలకు చల్లని తాగునీరు అందించడం ఓ మంచి సేవా కార్యక్రమమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లింగమర్ల కృష్ణారావు, లింగమర్ల సతీష్ కుమార్, షేక్ అజీజ్, గౌతమి కృష్ణ, కనగాల అనంతరాములు, అబ్దుల్ ఘనీ, పేటేటి నరేష్ తదితరులు, స్థానిక కార్పొరేటర్లు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## “మనం” న్యూస్ ఎఫెక్ట్

- పాడైన బోరనుకుంటే ...తప్పులో కాలేసినట్లే..
- “మనం” వార్తతో కదిలిన అధికార యంత్రాంగం
- బోరును వినియోగంలోకి తీసుకొచ్చిన అధికారులు



**పాల్వంచ, ఏప్రిల్ 17(మనం న్యూస్):** మండల పరిధి సోములగూడెం పంచాయతీలో వినియోగంలో ఉండి, అపరిశుభ్రతకు అలవాళంగా ఉన్న బోరు సమస్యపై “మనం” పత్రికలో ప్రచురితమైన “పాడైన బోరనుకుంటే- తప్పులో కాలేసినట్లే వార్తకు అధికార యంత్రాంగం స్పందించింది. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో వచ్చిన ఈ కథనాన్ని సీరియస్‌గా తీసుకున్న పాల్వంచ ఎంపీడీఓ తక్షణ చర్యలు చేపట్టారు. ఎంపీడీఓ ఆదేశాలతో కార్యదర్శి, సంబంధిత సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన రంగంలోకి దిగారు. అపరిశుభ్రంగా ఉన్న బోరుకు మరమ్మత్తులు నిర్వహించారు. తక్కువ సమయంలోనే పనులు పూర్తి చేసి, బోరును తిరిగి వినియోగంలోకి తీసుకొచ్చారు. దీంతో స్థానిక ప్రజలు ఉపశమనం పొందారు. ఈ సందర్భంగా గ్రామస్థులు “మనం” పత్రికకు కృతజ్ఞతలు తెలియజేస్తూ.. తమ సమస్యను వెలుగులోకి తీసుకొచ్చినందుకు గ్రామస్థులు అభినందించారు. అలాగే వేగంగా స్పందించి సమస్యను పరిష్కరించిన ఎంపీడీఓ, సిబ్బందిని ప్రశంసించారు. ప్రజా సమస్యలపై “మనం” న్యూస్ చూపిన చొరవతో అధికారుల్లో చైతన్యం పెరిగి, తక్షణ పరిష్కారం సాధ్యమవుతుందని ఈ ఘటన మరోసారి నిరూపించింది.

## తెలంగాణను అవమానించిన బాజపా ఎంపీ వెంటనే క్షమాపణ చెప్పాలి

- తెలంగాణ అంటే త్యాగం... అవమానిస్తే ప్రతిఘటన తప్పదు
- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్



**పాల్వంచ, ఏప్రిల్ 17(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును దేశ విభజనతో పోల్చుతూ.. అవమానకర వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఒక ప్రకటనలో రాహుల్ మాట్లాడుతూ.. దశాబ్దాల పాటు సాగిన ప్రజాస్వామ్య పోరాటం, వేలాది మంది అమరవీరులు త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఆయన గుర్తు చేశారు. ఎవరి దయతో కాదు, వేలాది మంది విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, కళాకారులు, గిరిజనులు, సబ్బండ వర్గాలు చేసిన పోరాటాలు, బలిదానాలతో సాధించుకున్న హక్కన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో శ్రీకాంత్ చారి, సిరిపురం యాదయ్య, కానిస్టేబుల్ కృష్ణయ్య, భోజ్య నాయక్, ప్రవీణ్ నాయక్ వంటి అనేకమంది అమరుల త్యాగాలు ఈ నేల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాయిని అలాంటి పవిత్ర పోరాటాన్ని భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చడం అత్యంత అవివేకమన్నారు. అయన వ్యాఖ్యలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని మండిపడ్డారు. తెలంగాణ పోరాట చరిత్ర తెలియకుండా మాట్లాడిన ఎంపీ  అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. పార్లమెంట్ లో తెలంగాణపై ఇలాంటి వ్యాఖ్యలు వచ్చినప్పటికీ.. తెలంగాణకు చెందిన ఎంపీలు మౌనంగా ఉండడం సిగ్గుచేటని విమర్శించారు. తెలంగాణ అంటే త్యాగం, తెలంగాణ అంటే పోరాటం, తెలంగాణ అంటే స్వాభిమానానికి ప్రతీకని ఆ స్వాభిమానాన్ని కాపాడుకోవడానికి తెలంగాణ సమాజం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది. బీజేపీ నాయకులు వెంటనే తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. రాష్ట్ర గౌరవాన్ని కాపాడే బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. అలాంటి సమయంలో మౌనం అనేది తెలంగాణ ప్రజల భావోద్వేగాలను అవమానించడమేనన్నారు. బీజేపీ పార్టీ నాయకులు పదేపదే తెలంగాణపై వ్యతిరేక భావజాలాన్ని వ్యక్తం చేస్తూ.. ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. తేజస్వి సూర్య వ్యాఖ్యల పై బీజేపీ పార్టీ స్పష్టమైన వైఖరి ప్రకటించి, తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## మహిళా డిగ్రీ కళాశాల (కొత్తగూడెం) నందు అడ్మిషన్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**పాల్వంచ, ఏప్రిల్ 17(మనం న్యూస్):**
తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో ( కొత్తగూడెం) 2026-2027 విద్యా సంవత్సరానికి అడ్మిషన్స్ ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డా బోయిన ఝాన్సీ రాణి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కళాశాలలో బిఏ( హెచ్ ఈ పి ), బీకాం లో కంప్యూటర్ అప్లికేషన్స్, బీకాం జనరల్, బిఎస్సి లో ఎంపీసీ, ఎంపీసీఎస్, ఎంఎస్సిఎస్,  బిజెడ్సి, ఎంజెడ్సి గ్రూపులలో అడ్మిషన్స్ కొరకు ఆసక్తి గలవారు ధ్రువ పత్రాలతో హాజరు కావాలని సూచించారు.

1. టెన్త్ మెమో.
2. ఇంటర్ మెమో.
3. ఆదాయ ధ్రువీకరణ పత్రము.
4. కుల ధ్రువీకరణ పత్రము.
5. 5 పాస్పోర్ట్ సైజ్ ఫొటోస్.
6. ఆధార్ కార్డు (ఫోన్ నెంబర్ లింక్).
7. స్టడీ సర్టిఫికెట్స్( 6నుండి - ఇంటర్) ధ్రువపత్రాలతో కళాశాలలో సంప్రదించాలని తెలిపారు.



వివరాలకు సెల్ 7993625632, 9603697171 నంబర్లను సంప్రదించాలని ప్రిన్సిపాల్ ఝాన్సీ రాణి పేర్కొన్నారు.

# నాయకపోడు జనాభాను గణనలో తక్కువగా చూపుతున్నారు

**దమ్మపేట,ఏప్రిల్ 17:(మనం న్యూస్ )** నాయకపోడు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పసుల బుచ్చయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో నాయకపోడు జనాభాను తక్కువగా చూపుతున్నారని, గణనలో తప్పులు దొర్లాయి అని ఆరోపిస్తూన్నారు. 1949లో చెంచు, గోండు, కొలమ్, కోయ, నాయకపోడు వంటి 9 గిరిజన తెగలను గుర్తించారు. ఆ తర్వాత 1950లో మరో తెగను కలిపి మొత్తం 10 తెగలను గుర్తించారు. తొలుత స్వతంత్ర తెగగా ఉన్న నాయకపోడు తెగను, ఆ తర్వాత గోండు తెగలో ఉపకులంగా కలపడం వలన తమ ప్రత్యేక గుర్తింపును, ప్రయోజనాలను కోల్పోయామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమను విడిగా గుర్తించాలని 2025 సంవత్సరంలో తెలంగాణ గవర్నర్ మరియు ట్రైబల్ వెల్ఫేర్ అధికారులకు వినతులు అందించాము అన్నారు. దీనిపై చర్చలు జరిపి, నాయకపోడు లను స్వతంత్ర గిరిజన తెగగా ప్రకటించడానికి 6 నెలల సమయం కోరారని, 2026 ఫిబ్రవరి 28 లోపు ప్రకటిస్తామని హామీ ఇచ్చినట్లు ఇందులో పేర్కొన్నారు. ప్రభుత్వం ఇటీవల 16-04-2026 నాటి రిపోర్టు ప్రకారం నాయకపోడుల జనాభాను కేవలం 16,000 గానే చూపిస్తోందని, ఇది వాస్తవ విరుద్ధమని, రాష్ట్రంలో నాయకపోడుల జనాభా సుమారు 6,00,000 (ఆరు లక్షలు) పైచిలుకు ఉంటుందని వారు తెలియజేశారు. తమ జనాభాను తక్కువ చేసి చూపడంపై



అభ్యంతరం వ్యక్తం చేస్తూ, నాయకపోడు తెగను స్వతంత్ర తెగగా గుర్తించి, ఖచ్చితమైన జనాభా లెక్కలను ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి పై తెలిపిన వివరాలతో కూడిన లేఖ ద్వారా తెలియజేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకపోడు సంఘ రాష్ట్ర సెక్రెటరీ భోగిరస్వామి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెక్రెటరీ తాళ్ళ దుర్గయ్య, కాసిని శ్రీనివాసరావు, పూసి నరేష్, గుళ్ళా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# డిఫెన్సివ్ డ్రైవింగ్ సూత్రాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చు

## - మల్టీ జోన్1 ఐజిపి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి



**దమ్మపేట, ఏప్రిల్ 17:(మనం న్యూస్ ):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా ూతీతీఱజవ ఖశ్రీఱజవ కార్యక్రమంలో రోడ్డు భద్రత గురించి దమ్మపేట మండల పరిధిలో వినాయక ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మల్టీ జోన్-1 ఐజిపి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి, ఐపిఎస్,జిల్లా కలెక్టర్ అంకిత్,జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించి ఆటో డ్రైవర్లకు,లారీ డ్రైవర్లకు,ఇతర వాహనదారులకు కంటి పరీక్షలు చేయించి వారికి కళ్ళజోళ్ళు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత,హెల్మెట్ పై అవగాహన గురించి పోటీ పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది.అదే విధంగా డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి దమ్మపేట పోలీసులు,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వారి సహకారంతో 10 మందికి డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించడం జరిగింది.గిరిజన గ్రామమైన కొండరెడ్ల నివసించే పూసుకుంట గ్రామానికి చెందిన 20 మంది యువకులకు ఐజీపి,ఎస్పీ,కలెక్టర్ హెల్మెట్లు పంపిణీ చేశారు.



ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి ఐపిఎస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ రోడ్డు ప్రమాదాలను నియంత్రించడంలో బాధ్యత గల పౌరులుగా మెలగాలని సూచించారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ సూత్రాలను పాటిస్తూ క్రమశిక్షణతో మెలిగే వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురికారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్,అశ్వారావుపేట సిఐ నాగరాజు రెడ్డి,దమ్మపేట ఎస్సై కిషోర్ రెడ్డి,దమ్ము పేట పోలీస్ సిబ్బంది,దమ్మపేట మండల వివిధ గ్రామాల సర్పంచులు,పంచాయతీ సెక్రెటరీలు,అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు,విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీ మెంబర్స్ వివిధ పార్టీల రాజకీయ నాయకులు,ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ప్రతిభకు సన్మానం

**దమ్మపేట, ఏప్రిల్ 17 (మనం న్యూస్)** ఏ.జి.హెచ్.ఎస్ దుర్గం గొల్లగూడెం పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు తమ ప్రతిభతో విశేష ఫలితాలు సాధించి పాఠశాలకు గౌరవం తీసుకువ చ్చారు.విద్యార్థిని వాసం శ్రీ సౌజన్య ,మొదటి సంవత్సరం బైపీసీ విభాగంలో 440లో 430 మార్కులు సాధించి అశ్వారా వుపేట మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ స్థానంలో నిలిచింది.అలాగే దాది జ్ఞానాంబిక,మొదటి సంవత్సరం సీఈసీ విభాగంలో 500లో 430 మార్కులు సాధించి అదే కళాశాలలో ప్రథమ స్థాయిలో రాణించింది. కుంజ సిరివెన్నెల, మొదటి సంవత్సరం సీఈసీ విభాగంలో 500లో 466 మార్కులు సాధించి దమ్మపేట మండలంలోని గురుకుల కళాశాల, అంకంపాలెంలో ప్రథమ శ్రేణి మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ప్రథమ శ్రేణిలో రాణించినందుకు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయు రాలు



శ్రీమతి చంద్రకళ,మరియు సిబ్బందితో పాటు కార్యక్రమంలో పెద్ద గొల్లగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీ యాట్ల రామదాసు, ఆత్మ కమిటీ డైరెక్టర్ రావుల అప్పారావు,పాల్గొని విద్యార్థుల ప్రతిభను అభినందించి సన్మానించారు.పాఠశాల పూర్వ విద్యార్థులు సాధించిన ఈ విజయాలు ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాయని ప్రధాన ఉపాధ్యాయురాలు చంద్రకళ, పేర్కొన్నారు.

మనం



# అశ్వారావుపేట

అశ్వారావుపేట - దమ్మపేట - అన్నపురెడ్డిపల్లి - చంద్రుగొండ - ములకలపల్లి

## రోడ్డు ప్రమాదాల నివారణకే 'అరైవ్--అలైవ్: ఐ.జి చంద్రశేఖర్ రెడ్డి

**దమ్మపేట,ఏప్రిల్ 17 (మనం న్యూస్) :** దమ్మపేట మండల కేంద్రంలో గల వినాయక ఫంక్షన్ హాల్ లో శు క్రవారం రోడ్డు ప్రమాదాల నివారణకు అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ఐ.జి చంద్రశేఖర్ రెడ్డి, కలెక్టర్ అంకిత్, ఎస్.పి రోహిత్ రాజు అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రమాదాలకు ముఖ్య కారణాలు అతివేగం, మత్తు పదార్థాలు సేవించి వాహనం నడపడం, ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం, అవగాహన లేకపోవడం వలన ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి. అత్యధిక ప్రమాదాలు జరుగుతున్న జిల్లాల్లో తెలంగాణ రాష్ట్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 11 వ స్థానంలో ఉంది అనేది ఆందోళన కల్గిస్తుంది. పంచాయతీ, పోలీస్, రవాణా, హెల్త్ పంచాయతీ శాఖల ఆధ్వర్యంలో రోడ్డు సేఫ్టీ అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సతీష్, సి.ఐ నాగరాజు, ఎస్.ఐ సాయి కిషోర్ రెడ్డి, తహసీల్దార్ రాం నరేష్ యాదవ్, ఎం.పి.డి.వో రవీందర్ రెడ్డి, సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కార్యదర్శి బండి అనంత కుమార్, ఎం.ఇ.ఓ జగపతి, ఎ.ఎం.సి చైర్మన్ వాసం రాణి, కక్కిరాల రమేష్, పగడాల రాంబాబు, వాసం శ్రీను, సొంగా ఏసుమణి, దేవయ్య, దారా మల్లిఖార్జునరావు, కాకా రమేష్, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులు పరిశీలించిన కలెక్టర్

**దమ్మపేట, ఏప్రిల్ 17 (మనం న్యూస్)** దమ్మపేట మండలంలోని పార్కలగండి, గ్రామంలో శుక్రవారం నాడు జిల్లా కలెక్టర్ అంకిత్, ఇందిరమ్మ గృహాల నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా గృహాల నిర్మాణ నాణ్యత, ప్రగతి, లబ్ధిదారులకు అందుతున్న సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు.లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని,పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.గృహాల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించా లని ఆదేశించారు.ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో రవీంద్ర రెడ్డి, తహసిల్దార్ రామ్ నరేశ్,పార్కల గండి, గ్రామ పంచాయతీ సెక్రటరీ సుజాత ,తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ జిల్లా కార్యదర్శి మండల పర్యటన

**దమ్మపేట, ఏప్రిల్ 17:(మనం న్యూస్ ) :** దమ్మపేట మండలం భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫీసులో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో కార్యదర్శి మాట్లాడుతూ దమ్మపేట మండలంలో ఉన్న ప్రజా సంఘాల అన్ని పూర్తి బాధ్యతతో పనిచేయాలని మేడే వార్షికోత్సవం ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. నీడలేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్ళు, కొత్త రేషన్ కార్డులు, మహాలక్ష్మి పథకం అర్హులైన మహిళలందరికీ 2500 ఇవ్వాలని,12 వేల రూపాయలు జీవన భృతి అందరికీ అమలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం నరాటి ప్రసాద్, అశ్వరావుపేట నియోజకవర్గ కార్యదర్శి ఎస్ డి సలీం,యార్లగడ్డ మణికంఠ, యార్లగడ్డ ఈశ్వరరావు, దొంగ లక్ష్మీనారాయణ,బత్తుల సాయి, తంగెళ్ల మూడి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మనం



# భద్రాచలం

భద్రాచలం - దుమ్ముగూడెం

## జంక్ ఫుడ్ వద్దు పోషకాహారం ముద్దు

**- దుమ్ముగూడెం అంగన్వాడి 2 కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం**



**దుమ్ముగూడెం, ఏప్రిల్ 17 (మనం న్యూస్):** పోషణ పక్వాడ్ కార్యక్రమం లో భాగంగా దుమ్ముగూడెం అంగన్వాడి కేంద్రం 2 లో గర్భిణీ,బాలింతలు, యుక్త వయసు బాలికలకు పోషణ ఆహారం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రం ఆవరణలో పోషణ పక్వాడ్ అంగన్వాడి చిహ్నాన్ని ముగ్గులతో వేసి అలంకరించారు. స్త్రీ గర్భం దాల్చిన నాటి నుండి శిశువుకి జన్మనిచ్చి మూడో సంవత్సరం వచ్చేదాకా పౌష్టికాహారం అందించే వెయ్యి రోజులు కార్యక్రమంలో భాగంగా 1000 అంకెను ముగ్గులతో వేసి ఆకర్షణీయంగా అలంకరించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమంలో 6 నెలల నిండిన బి. శివానీ అనే పాపకు అన్నప్రాసన కార్యక్రమం చేశారు. అనంతరం అంగన్వాడి టీచర్ ఎల్. గజలక్ష్మి మాట్లాడుతూ రక్త హీనత రాకుండా తీసుకోవలసిన పోషకాలు,అవి లభించే ఆహారం పై, అంగన్వాడీ కేంద్రం లో ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం,సేవలను వివరించారు.అనంతరం " జంక్ ఫుడ్ వద్దు,పోషకాహారం ముద్దు",ఆకు కూరలు తినండి,ఆరోగ్యంగా ఉండండి అని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దుమ్ముగూడెం సర్పంచ్ పెద్దెం.చిన్నక్క , వార్డు సభ్యులు కెల్లా.సంధ్యారాణి, దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోటేశ్వరీ ,మహిళలు,గర్భిణీస్త్రీలు,బాలింతలు,యుక్త వయసు బాలికలు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**భద్రాచలం, ఏప్రిల్ 17 (మనం న్యూస్):** డాక్టర్ భద్రాచలం నిఖిత హాస్పిటల్ నందు అగ్నిమాపక వారోత్సవాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నిఖిత హాస్పిటల్ అధినేత,స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.తెలంగాణ ఫైర్ రిజిస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ, సివిల్ డిఫెన్స్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలు కార్యక్రమం జరుగుతున్నవి. దానిలో భాగంగా నిఖిత హాస్పిటల్ లోని డాక్టర్స్, స్టాఫ్ కి అగ్ని ప్రమాదం జరిగితే ఎమర్జెన్సీగా ఏలా రెస్పాన్స్ అవ్వాలనే దానిపై అవగాహన చేస్తు వారి సూచనలు, సలహాలు పాటిస్తూ అగ్నిమాపక సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలి

**- ఏటిఏ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయ బాబు,**
**- నల్ల బ్యాడ్జీలు ధరించి ప్ల కార్డులతో ఉపాధ్యాయులు నిరసన**



**దుమ్ముగూడెం, ఏప్రిల్ 17 (మనం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని ఏటిఏ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయ బాబు డిమాండ్ చేశారు. శుక్రవారం రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ పిలుపుమేరకు దుమ్ముగూడెం మండలశీ మారాయి గూడెం మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణ లో పలు డిమాండ్లపై నల్ల బ్యాడ్జీలు ధరించి,ప్ల కార్డ్స్ తో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏటిఏ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయ బాబు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం అనేక సమస్యలను పెండింగ్లో ఉంచి ఉద్యోగ , ఉపాధ్యాయులను మోసం చేస్తుందని ఆరోపించారు. పి ఆర్ సి త్వరగా అమలు చేయాలని, ఉద్యోగుల పెండింగ్ బిట్స్ బిల్స్ చెల్లించాలని, ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈ హెచ్ ఎస్) ని అమలు చేయాలని, నూతన పెన్షన్ స్కీమ్ (సీపీ ఎస్ ) ని రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్ ( ఓ బి ఎస్ )ని అమలు చేయాలని, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు సోయం హనుమంతరావు, వాసం ఆదినారాయణ, సోడి సత్యప్రసాద్ రావు, సోడి రాంబాబు, వర్స సీతయ్య, హిందులత, బేబీ ,బాలరాజు , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ విధానం రద్దు చేయాలి



**భద్రాచలం, ఏప్రిల్ 17 (మనం న్యూస్ ):** తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం భద్రాచలంలో పీఆర్సీ అమలు జూన్ 2 లోపు చేయాలని, పెండింగ్ 5 డీఏ లు విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులు తక్షణమే మంజూరు చేయాలని, భద్రాచలం లో నిరసన లో సిపిఎస్ విధానం రద్దు చేయాలని, రిటైర్డ్ ఎంప్లాయిస్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, పాల్గొన్న శ్రీ నన్నపనేని మోహన్ హై స్కూల్ ఉపాధ్యాయులు.ఈ కార్యక్రమంలో పిఆర్ టి యు, యుటిఎఫ్, ఆటా నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయంను కలిసిన మొండికుంట సర్పంచ్



**అశ్వాపురం, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ):** పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లును శుక్రవారం మణుగూరు లోని ఆయన నివాసంలో మొండికుంట గ్రామపంచాయతీ సర్పంచ్ మద్రి సంధ్య, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులతో వెళ్లి కలిశారు. తొలుత ఆయనకు శాలువా కప్పి మెమొంటో అందజేశారు. బి జి కొత్తూరు గ్రామంలో సీతారామ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో జరిగిన పేలుళ్లలో దెబ్బతిన్న ఇళ్ల స్థానంలో ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, ప్రాజెక్టులో మా గ్రామానికి చెందిన రైతులు 102 ఎకరాల భూమి కోల్పోయారని వ్యవసాయం చేసుకోవడానికి భూములు లేకపోయినా ఊరు మీద మమకారంతో రైతులు పక్క గ్రామాల్లో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని కనీసం ఉండటానికి గూడు కూడా కరువైందని మొండికుంట గ్రామపంచాయతీకి అధికంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు.మొండికుంట గ్రామపంచాయతీ మెయిన్ రోడ్డుకు ఇరువైపులా అర్ధాంతరంగా ఆగిపోయిన డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేయాలని, కొత్తగా సిసి రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ స్తంభాలు మంజూరు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన త్వరలో అధికారులు వచ్చి ఈ సమస్యలను పరిశీలించిన తర్వాత పనులు మంజూరు చేస్తామని, గ్రామపంచాయతీ అభివృద్ధికి తన తోడ్పాటు తప్పక ఉంటుందని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఎమ్మెల్యే ని కలిసిన వారిలో ఉపసర్పంచ్ చలమల్ల శివకుమార్,వార్డు సభ్యులు ఆకిటి సిద్ధార్థ రెడ్డి, గ్రామస్తులు కొల్లు ఉప్పల్ రెడ్డి, పూజల రవి, మద్రి శంభారెడ్డి, తెల్లం కాంతారావు, పూణెం మల్లయ్య, పూణెం.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మగారిపల్లి పంచాయతీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి



**అశ్వాపురం, ఏప్రిల్ 17( మనం న్యూస్ ):** అమ్మగారిపల్లి గ్రామపంచాయతీలో సీసీ రోడ్లకు, డ్రైనేజీలకు నిధులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ శుక్రవారం సర్పంచ్ ఇర్పా కవిత పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలసి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే, గ్రామాభివృద్ధికి తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మాజీ ఉప సర్పంచ్ నేలపట్ల సుధాకర్ రెడ్డి, ఎస్.డి. అబ్జర్ ఉన్నారు.

## ప్రభుత్వ తీరుకు నిరసనగా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నల్ల బ్యాడ్జీలతో నిరసన



**గుండాల,ఏప్రిల్ 17(మనం న్యూస్):** టి జి ఈ జెఏసి పిలుపులో భాగంగా గుండాల మండలం లోని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు ఏకమై నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వీసం వీరస్వామి, ఓకే కృష్ణ, బట్టు రమేష్, భూక్య కర్ణ, బానోతు మురహరి బానోతు రామచంద్రు వజ్జ రఘుపతి ఈసం శ్రీనివాస్ కుంజ శరత్ బాబు సరోజిని యశోద గుండాల తాసిల్దార్ కు మెమోరండం ఇవ్వటం జరిగిందిప్రధాన అంశాలు.రెండోవ పి ఆర్ సి వెంటనే అమలు చేయాలి సి పి ఎస్ ని రద్దుచేసి. ఓ పి ఎస్ ని పునరుద్ధరించాలని.పెండింగ్ లో ఉన్న డి ఎ లను తక్షణమే చెల్లించాలి.ఈ హెచ్ ఎస్. పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# కేసుల భయం వద్దు..వెంటనే వైద్యశాలకు తరలించండి

**- గాయపడిన వ్యక్తికి తక్షణ చికిత్స అవసరం**
**- రోడ్డు ప్రమాదాల అవగాహన సదస్సులో సిఐ రాజువర్మ**






**చర్ల, ఏప్రిల్ 17 (మనం న్యూస్) :** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను వైద్యశాలకు తరలిస్తే తరలించిన వ్యక్తులపై ఎటువంటి కేసులు ఉండవని, కేసుల భయం లేకుండా వైద్యశాలకు తరలించి ప్రాణాలను కాపాడాలని సిఐ రాజువర్మ అన్నారు. శుక్రవారం చర్లలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సాయివర్ధన్ అధ్యక్షతన రహదారి ప్రమాదాలపై జరిగిన అవగాహన సదస్సులో సిఐ ప్రసంగించారు. తెలంగాణ డిజిపి ఆదేశాల మేరకు ఎరైవ్ - ఎలైవ్ కార్యక్రమంలో బాగంగా పోలీస్ శాఖ ఈ సదస్సును ఏర్పాటు చేసింది. ఎక్కడ ప్రమాదం జరిగినా క్షతగాత్రులను సమీపంలోని వైద్యశాలకు తరలించి చికిత్స చేయించాలని కోరారు. క్షతగాత్రులను వైద్యశాలకు తరలించిన వారిపై ఎటువంటి కేసులు ఉండవని, అటువంటి భయాలు పెట్టుకోవద్దని సూచించారు. తక్షణమే క్షతగాత్రులను వైద్యశాలకు తరలించి ప్రాణాలను కాపాడాలని కోరారు. డ్రైవర్లు సీట్ బెల్ట్ దరించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ దరించి ప్రాణాలను కాపాడుకోవాలన్నారు. ఎదుటి వాహనంను ఓవర్ టేక్ చేసే సమయంలో గమనించాలని, మూలమలుపుల వద్ద ఓవర్ టేక్ లు చేయవద్దని కోరారు. ప్రతి ఒక్కరూ రహదారి సూచనలను పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రుడికి చేయాల్సి ప్రదమ చికిత్సపై వివరించారు. ప్రతి వ్యక్తికి గోల్డెన్ అవర్ ఉంటుందని, గాయపడిన వ్యక్తికి గంటలోపు సరైన వైద్యం అందిస్తే ప్రాణం కాపాడవచ్చని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే గాయపడ్డ వ్యక్తి శ్వాస తీసుకుంటుంన్నాడా లేదా అని పరిశీలించాలని, ఎక్కడ గాయమయిందో గమనించాలని వెల్లడించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అదికారి కనపర్తి ఈదయ్య, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ రవికుమార్, కొయ్యూరు పి హెచ్ సి వైద్యులు డాక్టర్ హారిక, ఎస్ ఐ నర్సిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి తోకల సురేష్, వైద్య సిబ్బంది, వాహన డ్రైవర్లు పాల్గొన్నారు.



# మనం చర్ల

చర్ల మేజర్ పంచాయతీ - చర్ల మండలం

## ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**- తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించిన ఉద్యోగులు**





**చర్ల, ఏప్రిల్ 17 (మనం న్యూస్) :** ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తహసిల్దార్ కార్యాలయం వద్ద ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. రాష్ట్ర ఉద్యోగం సంఘం జేఏసీ పిలుపుమేరకు పెండింగ్‌లో ఉన్న 63 సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసిల్దార్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘం సభ్యులు నాయకులు మాట్లాడుతూ 2024 నుండి రిటైర్ అయిన ఉద్యోగులకు పెన్షన్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఐదు డిఏలతో పాటు వెంటనే పిఆర్సి ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. హెల్త్ స్కీమ్ వెంటనే అమలు చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలులోకి తీసుకురావాలని కోరారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని లేకపోతే మే 5వ తేదీ నుండి నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉద్యోగులకు అనేక హామీలను ఇచ్చి మర్చిపోయిందని మండిపడ్డారు. కొత్త హామీలు అమలు చేయకపోయినా పర్వాలేదు కానీ తమకు రావలసిన పాత బకాయిలను కూడా నిలిపివేసి ఇబ్బందులు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘం నాయకులు ఉయిక బాలకృష్ణ, కె రాంబాబు, చిడెం హిమగిరి, కే శ్రీలక్ష్మి, శ్యామల రామారావు, లక్ష్మీపతి, బత్తుల శ్రీనివాసరావు, పుప్పాల నరసింహారావు, దొడ్డి తాతారావు, ఆడెపు ముత్యాలరావు, అంకాల శ్రీనివాసరావు, ఆశపు శంకర్, ఏ నాగేశ్వరరావు, ఇతర ఉద్యోగ సంఘం నాయకులు, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆదివాసీ మహిళల పేరిట ఇసుక సొసైటీ ఏర్పాటు చేయాలి

**- ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ రాజు**



**చర్ల, ఏప్రిల్ 17 (మనం న్యూస్) :** చర్ల మండలంలోని కలివేరు గ్రామ పంచాయతీలో గల ఆదివాసీ మహిళల పేరిట ఇసుక సొసైటీ ఏర్పాటు చెయ్యాలని ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ ఇర్ప రాజు దొర డిమాండ్ చేశారు. గ్రామంలోని ఆదివాసీ మహిళల పేరిట ఇసుక సొసైటీ ఏర్పాటు చేసి ఆదివాసీ మహిళలు, జీవనోపాధి పొందే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్థికంగా అండదండలు అందించాలని, ఇందుకొరకు గిరిజన సంక్షేమ శాఖ, భద్రాచలం ఐటిడిఏ ద్వారా ప్రత్యేక నిధులు విడుదల చేయ్యలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం నుండి సరైన ఆర్థిక సహకారం లేకపోతే ఆదివాసీ మహిళలు ప్రైవేట్ కాంట్రాక్టర్లను, బినామీలను, బ్రోకర్ లను, గిరిజనేతరలను నమ్మి మోసపోవాల్సి వస్తోందన్నారని తెలిపారు. ఈ విషయమై భద్రాచలం ఐటీడీఏ పీవో గారు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

# విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

**- భద్రతా చర్యలను ప్రదర్శించిన ఎన్‌డిఆర్‌ఎఫ్**




**చర్ల, ఏప్రిల్ 17 (మనం న్యూస్) :** ప్రకృతి విపత్తులు సంభవించిన సందర్భంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం అవగాహన సదస్సు నిర్వహించింది. ఎన్డిఆర్ఎఫ్ 10 ఎఫ్ బెటాలియన్ ఇన్స్పెక్టర్ బిటెక్ సింగ్ నేతృత్వంలో శుక్రవారం చర్లలోని జూనియర్ కళాశాలలో విద్యార్థులు, స్థానికులకు అవగాహన సదస్సుతో పాటు విపత్తు సందర్భంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రదర్శించారు. ప్రకృతి విపత్తు, మానవ నిర్మిత విపత్తుల సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, ప్రదమ చికిత్స చేసే విదానం, సురక్షిత ప్రాంతానికి తరలించే పద్ధతులను వివరించారు. అగ్నిప్రమాదాలు, భూకంపాలు, ఉరుములు, మెరుపులు, వడగండ్ల వాన, ఈదురు గాలులు, వరదలు సంభంచిన, ఇతర అత్యవసర పరిస్థితులు, సాదారణ ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. వడగాలుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయ కూడని పనులను వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడివో కనపర్తి ఈదయ్య, ఆర్ ఎస్ఐ సిహెచ్ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ ముదరాజు, ఆర్ఐ నరసింహారావు, ఎస్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# జార్ఖండ్‌లో ఎన్ కౌంటర్

**- నలుగురు మావోయిస్టుల మృతి**



**చర్ల, ఏప్రిల్ 17 (మనం న్యూస్) :** జార్ఖండ్ లో భద్రతా బలగాలు మావోయిస్టులకు జరిగిన ఎదురుకాల్పులలో నలుగురు మావోయిస్టులు మృతిచెందారు. హజారీబాగ్ జిల్లాలోని ఖఫియా అటవీప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారం అందుకున్న 209 కోబ్రా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో మావోయిస్టులు ఎదురు పడటంతో ఇరువైపులా భారీగా కాల్పులు చోటుచేసుకున్నాయి. ఎన్ కౌంటర్ లో ఆర్ సి ఎం సహదేవ్ మహతో అలియాస్ అనుజ్, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు నటాషా, ఏరియా కమాండర్లు బుధన్ కర్మాలి, రంజిత్ గంగులు మృతిచెందగా వారి మృతదేహాలను భద్రతా బలగాలు స్వాదీన పరుచుకున్నాయి. సంఘటనా ప్రాంతం నుండి 2 ఏకే 47, ఒక కోల్డ్ ఏఆర్, ఒక ఇన్ సాస్ రైఫిల్ ను స్వాదీనపరుచుకున్నారు. కాగా ఆపరేషన్ కగార్ ముగిసిన అనంతరం ఇటీవల ఛత్తీస్‌ఘడ్ లో జరిగిన ఎన్ కౌంటర్ లో ఏసిఎం రూపే మృతి చెందగా తాజా ఎన్ కౌంటర్ లో నలుగురు కీలక నేతలు హతమవ్వడం గమనార్హం.


## తెలంగాణను అవమానించిన ఎంపీ తేజస్వి క్షమాపణ చెప్పలి

**- బిఆర్ఎస్ మండల యూత్ కార్యదర్శి కుప్పాల నిరంజన్**



**చర్ల ఏప్రిల్ 17 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును దేశ విభజనతో పోల్చుతూ అవమానకర వాక్యాలు చేసిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని తెలంగాణ ప్రజలకు బేషరుతుగా క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ యూత్ చర్ల మండల కార్యదర్శి కుప్పల నిరంజన్ డిమాండ్ చేశారు. దశాబ్దల పాటు సాగిన ప్రజాస్వామ్య పోరాటం, వేలాది మంది అమరవీరుల త్యాగాలతో తెలంగాణ రాష్ట్ర ఏర్పడిందని గుర్తు చేశారు. అలాంటి పవిత్ర పోరాటాన్ని భారత్ - పాకిస్తాన్ విభజనతో పోల్చడం అవివేకమని, తెలంగాణ ఆత్మగౌరవన్ని దెబ్బతిసే చర్య అని అభివర్ణించారు. పార్లమెంట్ లో తెలంగాణ పై ఇటువంటి వాఖ్యలు చేసినా తెలంగాణకు చెందిన ఎంపీలు మౌనంగా ఉండడం సిగ్గుచేటని విమర్శించారు. తేజస్వి సూర్య వ్యాఖ్యలపై బీజేపీ తన స్పష్టమైన వైఖరి ప్రకటించి తెలంగాణ ప్రజలకు క్షేమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# మనం



# ఇల్లందు

ఇల్లందు మున్సిపాలిటీ - ఇల్లందు మండలం - టేకులపల్లి - కామేపల్లి





## తెలంగాణ అమరవీరుల త్యాగాలను అవహేళన చేసిన తేజస్వి సూర్య

**అవగాహనారాహిత్యంతో పార్లమెంటులో మాట్లాడారు**

**తీవ్రస్థాయిలో మండిపడ్డ ఉమ్మడి ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ పార్టీ ఫౌండర్ దిండిగల**

**ఇల్లందు, ఏప్రిల్ 17 (మనం న్యూస్) :** పార్లమెంట్ ప్రత్యేక సమావేశల సందర్భంగా మహిళా బిల్లు పై మాట్లాడకుండా తెలంగాణా విభజనను ఇండియా పాకిస్థాన్ విభజనతో పోల్చి రాజ్యాంగాన్ని, నాలుగు కోట్లమంది తెలంగాణా ప్రజలను అవగాహనా రాహిత్యంతో తేజస్వి సూర్య అవమాన పరిచారు. ఇది తెలంగాణ అమరవీరుల త్యాగాలను అవహేళన చేయటమే. ఈ మాటలను వెనక్కు తీసుకుంటూ భేషరతుగా తెలంగాణా ప్రజలకు క్షమాపణ చెప్పాలి. తెలంగాణ ఏర్పాటు కోసం బీజేపీ కూడా తెలంగాణా జేఏసీ లో భాగస్వామిగా ఉండి రోడ్లమీద ఉద్యమాలు చేసింది, తెలంగాణ బిల్లుకు పార్లమెంట్ లో గట్టి మద్దతు దారునిగా నిలిచిందనే కనీస సోయి కూడా ఒక పార్లమెంట్ సభ్యునిగా అవగాహన లేకుండా మాట్లాడటం విచారకరపార్లమెంట్ లో దాదాపుగా అన్ని పార్టీలు తెలంగాణా బిల్లును ఆనాడు సమర్ధించాయి. ఈ సభ్యుడు తన అవగాహన లేమితో వారందరిని అవమానించినట్లుగానే భావించాలిసి వస్తుంది. ఇలాంటి దిగజారుడు మాటలు మాట్లాడి రాజ్యాంగన్ని తెలంగాణా ప్రజలను అవమానం పార్చిన తేజస్వి సూర్యను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని తెలంగాణా ఉద్యమ నాయకుడు, మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగాలా రాజేందర్ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో..దిండిగాల రాజేందర్ , సుదర్శనం రంగనాథ్, సిలివేరు సత్యనారాయణ,ఎండి. అబ్దుల్ జబ్బార్, శీలం రమేష్, పరిచూరి వెంకటేశ్వర్లు, ఎస్.కె. గాజీ అజ్మీరా భావ్ సింగ్,దాస్యం ప్రమోద్, డేరంగుల పోషం,నాగరాజు, నారపాక వసంత రావు, రాచపల్లి శ్రీను, సనా రాజేష్,స్వర్ణ పాక సత్యనారాయణ,రావ్లాల్ పాసిలలిత్ పాసి, శ్రీకాంత్, మల్సూర్, యలమందల వాసు, చిన్నారి గడ్డి శ్రీను, అటో పాసి గధే రమేష్,శ్రీనుఎస్.కె. ఇమ్రాన్, గోల్ ఇమ్రాన్, షేక్ కరీం పాషా, చీమల సుజాత, మదర్ బీ, భాగ్య, దమర శ్రీనివాస్, కుంజ సతీష్, మనఘంటి శివ, రసూల్ మాన్య, కిషన్ పాసి, వీరభద్రం, శ్రీనివాస రావు, కోడి లక్ష్మయ్య, బజారు సత్యనారాయణ, ఖమ్మ, శ్రీకాంత్ యాదవ్, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇల్లందు మున్సిపాలిటీ 24 వార్డుల్లో మహిళా కమిటీలు

**పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప**



**ఇల్లందు, ఏప్రిల్ 17 (మనం న్యూస్):** పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే ఆదేశానుసారం పట్టణంలో 24 వార్డులలో ప్రతి ఒక్క వార్డు నుంచి మహిళా కమిటీలు వేయడం జరుగుతుంది అన్నారు..మూడవ వార్డులో జరిగిన మహిళ కాంగ్రెస్ కమిటీ లో ఆమె మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను సంక్షేమా పథకాలను ప్రతి ఒక్క మహిళకు ఎన్నో అందేలా తప్పకుండా కృషి చేస్తానని పార్టీకి ప్రభుత్వానికి అనుసంధానంగా కృషి చేస్తాననిఈ సందర్భంగా గాలిపల్లీ స్వరూప మాట్లాడుతూ ప్రతి వార్డు నుంచి మహిళలకు ప్రత్యేకమైన కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికై మహిళలు ఎంతో కృషి చేయాలని పార్టీని బలోపేతం చేయాలని ప్రతి ఒక్క మహిళ వార్డు నుంచి ముందుకు వచ్చి పార్టీఅభివృద్ధికితోడ్పడాలని,కాంగ్రెస్ పార్టీ చేసే ప్రతి ఒక్క కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరుతూ ఆమె తెలిపారు, ఈకార్యక్రమంలో పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప, మూడవ వార్డు కౌన్సిలర్ అజ్మీర వంశీ,ఐదవ వార్డు కౌన్సిలర్ చల్ల విజయభారతి,, డి బ్లాక్ అధ్యక్షరాలు కమలమ్మ , కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మడుగు వెంకటలక్ష్మి,మూడవ వార్డు ముఖ్య నాయకురాలు బొందిలి విజయ, శ్వేత, కవిత, ఉమా, తదితరులు పాల్గొన్నారు...

## బాల్యవివాహాలను అంతం చేద్దాం

**– ఆడపిల్లలకు బంగారు భవిష్యత్తును అందిద్దాం**

**– జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి విద్యా చందన,**

**– జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లెనినా**

**– బాల్య వివాహలకు వ్యతిరేకంగా వాల్ పోస్టర్ ఆవిష్కరణ**

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 17 (మనంప్రతినిధి):** ఎయిడ్ (యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్) సంస్థ వారి ఆధ్వర్యంలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ వారి సౌజన్యంతో బాల్య వివాహాల నిర్మూలనకై వాల్ పోస్టర్ ఆవిష్కరించారు.బాల్య వివాహాల నిర్మూలనకై అందరూ నడుం బిగించాలని బాలల యొక్క భవిష్యత్తుకు ఎంతో కీలకంగా అని, బాల్య వివాహాలు అనేవి ఒక సామాజిక దురాచారం, అనదిగా కొనసాగుతున్నటువంటి ఈ సాంఘిక దురాచారాన్ని అందరం కలిసి సమూలంగా నిర్మూలించాలని బాల్య వివాహం అనేదే లేని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కై నిరంతరం శ్రమించాలని డి ఆర్ డి ఓ విద్యాచందన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అనునిత్యం గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని బాలల పరిరక్షణ విభాగం ద్వారా బాలలకు సేవలను అందిస్తున్నట్లు తెలిపారు . చిన్న వయసులోనే వివాహం చేయడం వల్ల బాలికలకు శారీరక మానసిక ఆరోగ్య రుగ్మతలు వస్తాయని, సరైన పరిపక్వత లేక పుట్టే పిల్లలు కూడా అనేక రకాల లోపాలతో పుట్టడం వల్ల జీవితాంతం ఆ మనోవేదన అనుభవించాల్సి వస్తుందని, కొన్ని సందర్భాలలో మాత శిశు మరణాలు కూడా జరుగుతాయని, ఈ నష్టాల వలన స్త్రీ పురుష నిష్పత్తి కూడా గణనీయంగా పడిపోతుందని జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లెనినా తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపిఎంలు డి సమ్మక్క , నర్మద , ఏపిఎం అనురాధ ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వి రాజేష్ కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్స్ మోహన్ , మాన్సింగ్,జ్యోతి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.



## అధికారం కోల్పోయి అసహనంతో మాట్లాడుతున్న పువ్వాడ

**కమ్యూనిస్టు కుటుంబంలో పుట్టిన విషయం మర్చిపోయి మాట్లాడొద్దు**

**హరితహారం పేరుతో అమాయక గిరిజన పోడు రైతులపై కేసులు పెట్టిన చరిత్ర మీది**

**మాజీ మంత్రి పువ్వాడపై వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఫైర్**



**కారేపల్లి, ఏప్రిల్17 (మనం న్యూస్):** మాజీ మంత్రి పువ్వాడ అధికారం కోల్పోయిన అసహనంతో మాట్లాడుతున్నారని, హరితహారం పేరుతో అమాయక గిరిజన ప్రజలపై అక్రమ కేసులు పెట్టిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీ సొంతమని మాజీ మంత్రి పువ్వాడపై వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ శుక్రవారం మండిపడ్డారు.వైరా మున్సిపాలిటీలో కుటుంబ సభ్యుల పేరిట కాంట్రాక్టు పనులను ప్రారంభించి మధ్యలోనే చేతులెత్తేసిన ఘనత పువ్వాడకే చెందుతుందని, సామాన్యుడిగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించి,కష్టపడి పైకొచ్చిన ఘనత తనదని రాందాస్ నాయక్ తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఉప ముఖ్యమంత్రి భట్టి ఆశీస్సులతో అహర్నిశలు వైరా నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసమే నిరంతరం కష్టపడి పనిచేస్తున్న తనపై బురద చల్లే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.వైరా నియోజకవర్గంలో 100 కోట్ల అభివృద్ధి పనులు కూడా జరగలేదని విమర్శించిన పువ్వాడ అజయ్ మాటల్లో అధికారం కోల్పోయిన అసహనం అసూయ కనిపిస్తున్నదని ఎద్దేవా చేశారు.ఘనమైన కమ్యూనిస్టు చరిత్ర కలిగిన కుటుంబంలో పుట్టిన పువ్వాడ అజయ్ హుందాగా వ్యవహరించాలని సూచించారు.చుట్టం చూపుగా వచ్చి మీటింగ్లు పెట్టి విమర్శిస్తే చూస్తూ ఊరుకోబోమని,తగిన బుద్ధి చెబుతామన్నారు.మాదారం,గాదెపాడు గ్రామాల్లో పర్యటన: సింగరేణి మండల పరిధిలోని మాదారం గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ప్రాథమిక సహకార సంఘం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కొనుగోలు కేంద్రం ద్వారా రైతులు పండించిన ప్రతి మొక్కజొన్న గింజను సైతం కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. గ్రామంలో నెలకొని ఉన్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు చేపడతామని గ్రామస్తులకు భరోసా కల్పించారు.

**గాదెపాడులో సమీక్ష**

అనంతరం గాదెపాడు గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన నివేదికను ప్రజల ముందే చదివి వినిపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం రేవంత్ సర్కార్ ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్న విషయాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంట సొసైటీ స్పెషల్ ఆఫీసర్ మేరీ,తహసిల్దార్ వెంకటేశ్వర్లు,ఎంపీడీవో శ్రీనివాసరావు,ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్,ఏవో బట్టు అశోక్, సొసైటీ సీఈవో బొల్లు హనుమంతరావు,ఏపిఎం పిడమర్తి వెంకటేశ్వర్లు,సీఐ సాగర్,ఎస్సై బైరు గోపి, హౌసింగ్ ఏఈలు నాగేందర్,స్వప్న,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల,జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రామ్మూర్తి నాయక్, మాజీ సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు,మాజీ సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య,మాదారం సర్పంచ్ అజ్మీరా ఉమారాణి, గాదేపాడు సర్పంచ్ భూక్య రంజిత్ నాయక్,పేరుపల్లి సర్పంచ్ బానోత్ పద్మావతి,మంగలి తండ సర్పంచ్ ధారావత్ వెంకటేశ్వర్లు,గుంపెల్లగూడెం సర్పంచ్ కృష్ణవేణి,దిశ కమిటీ సభ్యురాలు పొలంపల్లి సర్పంచ్ హేమలత, సింగరేణి సర్పంచ్ మేదరి వీరప్రతాప్,వివిధ జీపీల సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

**- ఏరియా ఆసుపత్రిలో హెచ్‌డీఎస్ సమీక్ష సమావేశం**
**- వైద్య సేవలపై ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రశంసలు**

**మణుగూరు, ఏప్రిల్ 17(మనం న్యూస్):** మణుగూరు మండలంలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్‌డీఎస్ (హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ) సమీక్ష సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై ఆసుపత్రి పనితీరును సమీక్షించారు. సమావేశంలో ఆసుపత్రి అందిస్తున్న వైద్య సేవలు, రోగులకు అందుతున్న సౌకర్యాలు, మౌలిక వసతులు, సిబ్బంది పనితీరు వంటి అంశాలపై సవివరంగా చర్చ జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆసుపత్రి అందిస్తున్న సేవలను హృదయపూర్వకంగా అభినందిస్తూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో సిబ్బంది చేస్తున్న కృషి ప్రశంసనీయమని తెలిపారు. భవిష్యత్తులో ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించేందుకు తాను కట్టుబడి ఉన్నానని, ప్రభుత్వ తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డా. ఎం. గౌరీ ప్రసాద్, తహసిల్దార్ నరేష్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, లంక మల్లారం సర్పంచ్ పూణెం రమేష్, సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.






# సింగరేణి ఆసుపత్రి రహదారి వెంబడి బస్ షెల్టర్ నిర్మాణం చేపట్టాలి


**- యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలి**
**- బ్రాంచి మేనేజర్ శివ కృష్ణ చారి కి వినతి పత్రాన్ని అందచేసిన ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి**

**మణుగూరు, ఏప్రిల్ 17 (మనం న్యూస్):** మణుగూరు సింగరేణి ఏరియా ఆసుపత్రి రహదారి వెంబడి రోగుల సౌకర్యార్థం కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మణుగూరు బ్రాంచి వారు బస్ షెల్టర్ నిర్మించాలని కోరుతూ మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు శుక్రవారం నాడు బ్రాంచి మేనేజర్ శివ కృష్ణ చారి కి వినతి పత్రాన్ని అందించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మణుగూరు ఏరియా బ్రాంచి ప్రగతిలో మణుగూరు సింగరేణి ఏరియా కార్మికుల పాత్ర మరువలేనిదని ఆయన తెలిపారు.. ఏరియా సంస్థ ప్రగతి కోసం రేయింబవళ్లు కష్టపడి పనిచేసే కార్మికులకు మణుగూరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు అందించే సేవలు మరువలేనివి అందిస్తున్న సేవలకు మణుగూరు ఏరియా టి బి జి కె యస్ తరుపున హృదయ పూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు... సింగరేణి సంస్థ లో పని చేసే కార్మికులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో సాలరీ అకౌంట్ కలిగి ఉంటే సహజ మరణం పొందిన కార్మికులకు 10 లక్షల రూపాయల ప్రమాద బీమా పథకం అమలు చేయడం చారిత్రాత్మకమైన నిర్ణయం అని ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి ధన్యవాదాలు తెలియజేశారు. సింగరేణి సంస్థ ప్రగతి లో కీలక భూమిక పోషించే కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు సహజ మరణానికి ప్రమాద బీమా పథకం అమలు చేసే అంశంలో ఆలోచన చేయాలని ఆయన తెలిపారు. బస్ షెల్టర్ నిర్మాణం వల్ల హాస్పిటల్ కు వచ్చే రోగులకు, వృద్ధులకు, మహిళలకు ఎండ, వాన నుంచి ఎంతో రక్షణ ఇస్తుందని ఆయన వినతి పత్రంలో పొందుపరచి అందించారు.. టి బి జి కె యస్ చేసిన విజ్ఞప్తి పై బ్యాంక్ మేనేజర్ సానుకూలంగా స్పందించినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగేల నాగేశ్వర రావు, సుద్దాల సంపత్ కుమార్, పి కె నాగరాజు తదితరులు పాల్గొన్నారు




# వెంకట్రావుపేట సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక

**మణుగూరు, ఏప్రిల్ 17(మనం న్యూస్):** పినపాక మండలం వెంకట్రావుపేట గ్రామపంచాయతీ లో ఇండిపెండెంట్ గా గెలిచిన సర్పంచ్ సింధూజ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ చేరిక కార్యక్రమం మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. గ్రామస్థులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు నాయకులు పార్టీని బలపరిచే దిశగా ముందుకు రావడం ఆనందదాయకమన్నారు. కాంగ్రెస్ పార్టీ శక్తివంతం కావడానికి స్థానిక నాయకులు ముందుకు రావడం అభినందనీయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పొడియం బాలరాజు

**మణుగూరు, ఏప్రిల్ 17(మనం న్యూస్):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎంపిక చేసి రాష్ట్ర కమిటీలో స్థానం కల్పించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీ ఈటెల రాజేందర్, జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేసారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బీజేపీ నాయకత్వాన్ని, కార్యకర్తలను సంయమనం చేసుకుంటూ, అందరినీ కలుపుకుంటూ, ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తూ , పార్టీ అభివృద్ధికి పాటు పడతానని, జిల్లాలో అత్యధికులు దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు కనుక అర్హులైన వారందరికీ కేంద్ర ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానని, వికసిత భారత్ కొరకు ప్రజలందరూ బీజేపీ తో కలిసి రావాలని, వచ్చే ఎన్నికల్లో బీజేపీ విజయం తథ్యం అని తెలియజేశారు.





మనం
జనం కోసం అక్షర యజ్ఞం.

# మణుగూరు

**మణుగూరు మున్సిపాలిటీ - మణుగూరు మండలం - అశ్వాపురం**

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు, ఏప్రిల్ 17(మనం న్యూస్):** మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు 20 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.15 లక్షల రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న ప్రజలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అవసరమైన వారికి తక్షణ ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎలాంటి కష్టాల్లో ఉన్నా ప్రభుత్వం తమతోనే ఉందని ఆయన భరోసా ఇచ్చారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కార్మికుల పనివేళలు మార్పు చెయ్యాలి

**- కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటీయుసి కార్యదర్శి ఆదేర్ల సురేందర్**

**మణుగూరు, ఏప్రిల్ 17(మనం న్యూస్):** మణుగూరు ఏరియాలో పని చేస్తున్నా సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఎండల తీవ్రత పెరగడం వలన పని వేళలను మార్పు చెయ్యాలని రక్షణలో భాగంగా మార్పు చెయ్యాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏ ఐ టి యు సి మణుగూరు ఏరియా కార్యదర్శి ఆదేర్ల సురేందర్ సింగరేణి యాజమాన్యని కోరారు. పని వేళలు మార్పు చేయడంతో పాటు మజ్జిగ, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందించాలని విజ్ఞప్తి చేశారు. మణుగూరు పీవి కాలనిలో పని చేస్తున్నా కాంట్రాక్టు కార్మికులతో మాట్లాడుతూ వడదెబ్బకు గురికాకుండా రక్షణ చర్యలను చేపట్టాలని డిమాండ్ చేశారు. జనరల్ సమ్మెలో పాల్గొన్నా కాంట్రాక్టు కార్మికులకు నో వర్క్ నో పే ని అమలు చెయ్యాలి. జరిమానా పద్దతిని రద్దు చెయ్యాలని జరిమానా విధించిన అట్టి డబ్బులను తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ బేరర్స్ జి యం కమిటి సభ్యులు ఆవుల నాగరాజు మణుగూరు ఏరియా సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అడబాల ప్రవీణ్ కుమార్, భీమరాజు సమ్మయ్య శ్రీవాణి మంగ బాష వీరబాబు లక్ష్మి మేరీ మణెమ్మ రామకృష్ణ నాగరాజు నగేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఇంటర్మీడియట్ విద్యార్థులను అభినందించిన సర్పంచ్

**అశ్వాపురం, ఏప్రిల్ 17( మనం న్యూస్ ):** ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తీర్ణత సాధించిన రామచంద్రాపురం విద్యార్థినీ విద్యార్థులను సర్పంచ్ భూరెడ్డి స్వాతి వెంకటరెడ్డి అభినందించి శాలువాల తో సన్మానించారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇంటర్మీడియట్ విద్యార్థులు వారి తల్లిదండ్రులతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భవిష్యత్ కార్యాచరణపై విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఆరోగ్యమే మహాభాగ్యం సూక్తిని పాటిస్తూ, విద్యార్థులు ఎక్సర్ సైజులు, యోగాసనాలు చేస్తూ ఉల్లాసంగా ఉండాలని, వారికి యోగా మ్యాట్స్ ను బహూకరించారు. ఈ సందర్భంగా పేరెంట్స్ సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మనం



# పినపాక

పినపాక - కరకగూడెం - ఆళ్లపల్లి - గుండాల- బూర్గంపాడు

## మండల కేంద్రంలో మొక్కజొన్న కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

**– పాయం వెంకటేశ్వర్లకు వినతి పత్రం అందచేత**
**– సిపిఐ మండల కార్యదర్శి వాగబోయిన రమేష్, సామాజిక నేత షారోజ్**



**గుండాల,ఏప్రిల్ 17(మనం న్యూస్):** గుండాల మండలంలోని రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ నాయకులు వాగబోయిన రమేష్ సామాజిక నేత షారోజ్ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గుండాల ప్రాంతంలో రైతులు పెద్ద ఎత్తున మొక్కజొన్న పండిస్తున్నప్పటికీ సరైన కొనుగోలు కేంద్రం లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అరుగాలం కష్టపడి రైతులు పంటలు పండిస్తే నష్టాలు వాటిల్లుతున్నాయని తెలిపారు. స్థానికంగా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తే రైతులకు సరైన ధర లభించడమే కాకుండా మధ్యవర్తుల దోపిడీ తగ్గుతుందని అన్నారు ప్రభుత్వం తక్షణమే స్పందించి గుండాలలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని వారు ఎమ్మెల్యేను కోరారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు

## ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలి

**–టీజీఈ జేఏసీ ఆధ్వర్యంలో తహాశీల్దార్‌కు వినతి**



**బూర్గంపహాడ్, ఏప్రిల్ 17(మనం న్యూస్):** రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని టీజీఈ జేఏసీ(తెలంగాణ ఎంప్లాయిస్, టీచర్స్, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ) ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రమైన తహాశీల్దార్ కార్యాలయంలో నాయకులు తహాశీల్దార్ కేఆర్కే ప్రసాద్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు ఏళ్ల తరబడి పెండింగ్లో ఉండటంతో కుటుంబ, ఆర్థికపరంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలుచేయడం, రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లులను క్లియర్ చేయడం, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ను రద్దు చేసి ఓపీఎస్ విధానం పునరుద్ధరించాలని, 2004 సెప్టెంబర్ 1కి ముందు నియామకమైన ఉద్యోగులకు ఓపీఎస్ అమలుచేయాలని, పెండింగ్ డీఏ బకాయిలు విడుదల చేయడంతో పాటు 61 ఏళ్లు నిండిన వీఆర్ఎల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని జేఏసీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో యదుసింహరాజుతో పాటు ఆయా శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మొక్కజొన్నల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

**– అఖిలభారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ డిమాండ్**




**గుండాల,ఏప్రిల్ 17(మనం న్యూస్):** గుండాల మండలంలో గుండాల, కాచనపల్లి, చెట్టుపల్లి గ్రామాల్లో ప్రాథమిక సహకార పరపతి సంఘం (పిఏసిఎస్) ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో గుండాల మండల కేంద్రంలో ప్రదర్శన నిర్వహించి తహసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా నాయకులు గుండాల సర్పంచ్ కొమరం సీత రాములు, పూనెం రంగయ్యలు మాట్లాడుతూ గుండాల మండలం వ్యాప్తంగా దరిదాపు 40 శాతం మంది రైతులు యాసంగి మొక్కజొన్నలు పండించారని ప్రభుత్వం మద్దతు ధర 2400 ఉండగా బయట వ్యాపారస్తులు 1700 కి కొనుగోలు చేస్తున్నారని ఎంతో కష్టపడి పంట పండిస్తే రైతులకు కనీసం పెట్టుబడి కూడా వెళ్ళట్లేదని ఆందోళన వ్యక్తం చేశారు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తమని పేపర్ ప్రకటనలు తప్ప ఏర్పాటు చేసిన దాఖలు లేవని వెంటనే ప్రభుత్వం ప్రాథమిక సహకార పరపతి సంఘం (పిఏసిఎస్ )ద్వారా కొనుగోలు కేంద్రాలన్ని ఏర్పాటు చేసి రైతులను ఆదుకో వాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనకు బిఆర్ఎస్ మండల నాయకులు గడ్డం వీరన్న మద్దతు ప్రకటించారు ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు గడ్డం లాలయ్య, యాసారపు వెంకన్న,అరెం నరేష్, పర్శక రవి, పాయం ఎల్లన్న, పెండ కట్ల పెంటన్న, ఈసం మంగన్న, మానాల ఉపేందర్, పునెం నరసన్న, భానోత్ లాలు, బుఖ్య వెంకన్న, తాటి రమేష్, కల్తీ ప్రమోద్, మోకాళ్ళ సూర్యనారాయణ పాల్గొన్నారు.

## తక్షణమే ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

**–బూర్గంపహాడ్ వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద రైతుల ఆవేదన**



**బూర్గంపహాడ్, ఏప్రిల్ 17:** బూర్గంపహాడ్ మండలంలో ధాన్యం కొనుగోళ్లు తక్షణమే చేపట్టాలని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం ఆరబోసిన రైతులు కొనుగోళ్లు చేపట్టకపోవడంతో యార్డు వద్ద తమ ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో గత నెలరోజులుగా ముమ్మరంగా వరికోతలు జరుగుతున్నాయని, కోసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో మార్కెట్ యార్డులోనో, రోడ్ల పక్కనో, రైతుల కల్లాల్లోనో ఆరబెట్టుకుని కోనుగోళ్ల కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. అకాల వర్షాల సంభవిస్తే ఆరుగాలం కష్టించి పండించిన పంట నీటిపాలయ్యే అవకాశం ఉందని...ఈ క్రమంలో పగలనకా...రాత్రనకా పంటను కాపాడుకోవాల్సి వస్తుందని అన్నదాతలు తమ ఆక్రందన వ్యక్తం చేశారు. ఇది అదునుగా భావిస్తున్న దళారులు పండించిన పంటకు సరైన మద్ధతు ధర చెల్లించకుండా పలు కారణాలతో తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ తమ కష్టాన్ని దోచుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రోజుల తరబడి ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులతో పాటు బీఆర్ఎస్ నాయకులు కేవీ రమణ ఉన్నారు.

## ఆళ్లపల్లిలో గోల్డెన్ అవర్‌పై పోలీసుల అవగాహన..

**ఆళ్లపల్లి, ఏప్రిల్ 17 (మనం న్యూస్):** ఆళ్లపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో స్థానిక ఎస్సై ఎం సోమేశ్వర ఆధ్వర్యంలో వైద్య సిబ్బందికి, 108 వాహన సిబ్బందికి, అదేవిధంగా ప్రజలకు గోల్డెన్ అవర్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్ – అలైవ్ కార్యక్రమం నేపథ్యంలో గోల్డెన్ అవర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. రోడ్డుపై ప్రయాణిస్తున్న సమయంలో ఎవరికైనా రోడ్డు ప్రమాదం జరిగితే అక్కడి నుండి వెళ్లిపోకుండా బాధితులను రక్షించేందుకు ముందుకు రావాలని, వెంటనే 108 వాహనానికి సమాచారం అందించి ఆసుపత్రికి తరలించేందుకు సహకరించాలని సూచించారు. ప్రమాదం జరిగిన గంటలోపు మీరు అందించే సహకారం నిండు జీవితాలను కాపాడుతుందని ప్రతి ఒక్కరూ ప్రమాదాలకు గురి అయిన బాధితులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రమాదేవి,



వైద్య సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ప్రజలు, పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత - మనందరి బాధ్యత

**అశ్వాపురం, ఏప్రిల్ 17( మనం న్యూస్ ):** రోడ్డు భద్రత మనందరి బాధ్యతని, ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ రోడ్డు ప్రమాదాలను అరికడదామని మణుగూరు సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ వంగ రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అశ్వాపురం పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన అరైవ్ – అలైవ్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, మితిమీరిన వేగం మానుకోవాలని, మన కుటుంబ సభ్యులు మన కోసం ఎదురుచూస్తున్నారనే ఆలోచనతో,



సుఖమైన ప్రయాణం చేయాలన్నారు. మండల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు అక్కడ ఉండే వ్యక్తులు బాధితుల పట్ల ఏ విధమైన చికిత్స చేయాలి, వారి ప్రాణాలను ఏ విధంగా కాపాడాలనే విషయాలను డెమో ద్వారా తెలియజేశారు. ప్రమాదాలు జరిగినప్పుడు గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం సర్పంచ్ బానోత్ సదర్ లాల్, సిఐ జి అశోక్ రెడ్డి , ఎస్సై రాజేష్, ఎంపీడీఓ ముత్యాల రావు, డిప్యూటీ తహశీల్దార్ రాజేశ్వరరావు, రాజకీయ ప్రతినిధులు,ఆర్ఎంపీ డాక్టర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలోనే అభివృద్ధి

**– కోట్ల రూపాయలతో వైరా పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్న ఎంఎల్ఏ**

**– మున్సిపల్ ఛైర్‌పర్సన్ కాపా చంద్రకళ**



**వైరా, ఏప్రిల్ 17 (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ హయాంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి చేపట్టినప్పటి నుండి ఆరు గ్యారంటీలను ప్రభుత్వం త్రికరణ శుద్ధిగా అభివృద్ధి చేస్తుందని, తెలంగాణ ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కి 250 కోట్ల రూపాయలతో శంకుస్థాపన చేశారని, ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని, మున్సిపల్ చైర్మన్ చంద్రకళ అన్నారు. ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ ప్రెస్ మీట్ లో వైరా మున్సిపల్ చైర్మన్ కాపా చంద్రకళ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదునూరి సీతారాములు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి అశోక్ మాట్లాడుతూ గురువారం వైరాలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడిన విషయాలపై కౌంటర్ ఇచ్చారు.అలాగే ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి పమ్మి అశోక్ మాట్లాడుతూ వైరాలో జరిగిన పాత్రికేయ సమావేశంలో బిఆర్ఎస్ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వాస్తవాలు తెలుసుకోకుండా పూర్తిగా అవాస్తవాలతో పత్రికా సమావేశం నిర్వహించినారని ప్రెస్ మీట్ లో మాట్లాడిన మాటల్లో ఏ ఒక్కటి నిజం లేదని వాళ్ళ రాజకీయ లబ్ది కోసం మాత్రమే ప్రెస్ మీట్ ఏర్పాటు చేసినారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చక పోగా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి, కమిషన్లతో, భూ కబ్జాలు చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన ఘనత బి ఆర్ఎస్ పార్టీకే దక్కిందని అన్నారు. లేనిపోని అవాస్తవాలు మైకుల ముందు మాట్లాడిన ప్రజాప్రతినిధులుగా మీరు పనికి రారని ప్రజలు మీకు ఓట్లు వేయలేదని అది మీరు గమనించి మాట్లాడాలని సూచించారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ నాయకత్వంలో వైరా పట్టణం లోని అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ వైరా నియోజకవర్గ కేంద్రాన్ని అభివృద్ధి పథంలో నడిపి స్తున్నారని, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ నాయకత్వంలో నాయకులందరూ అభివృద్ధి పథంలో వారిచ్చే నిధులతో పల్లె పల్లెను పట్టణాలను అభివృద్ధి చేస్తూ పట్టణాలను సుందరీకరిస్తూ రైతు పక్షాన, పేదవాడి పక్షాన నిరంతరం అభివృద్ధి కోసం తపిస్తున్న వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అని, రాందాస్ నాయక్ కృషి, పట్టుదలతో వైరా నియోజకవర్గ అభివృద్ధిని ఈ సభా ముఖంగా మీ అందరికీ తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ డాక్టర్ సెల్ అధ్యక్షులు కాపా మురళీకృష్ణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ ఉపాధ్యక్షులు రాంపూడి రోశయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పనితి శ్రీనివాసరావు, సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలం చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ నాయకులు వీరంశెట్టి సీతారాములు, పాలేటి నరసింహారావు, రచ్చబంటి బలరామయ్య, కొల్లి రమేష్, లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఖానాపురం సర్పంచ్ బానోత్ బాలాజీ నాయక్, తాటిపూడి సర్పంచ్ జవ్వాజి అశ్విని, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు వాంకుడోత్ బిక్య, గూడూరు రామశేశిరెడ్డి, ఉండు శ్యాంబాబు, కన్నెగంటి నగేష్, పూర్ణ, వేముల రత్నాకర్, గోరంట్ల పిచ్చారావు, నంబూరి ఓంకార్ కార్తీక్, మోదుగు లక్ష్మయ్య, రేచర్ల నాగేశ్వరరావు, ఆసంగులపాటి రవి, సయ్యద్ అన్వర్, చింతనపు ప్రసాద్, కొమ్ము భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు యువజన కాంగ్రెస్ ఛలో హైదరాబాద్

## యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేజెండ్ల సాయికుమార్



**ఖమ్మం, ఏప్రిల్ 17(మనం న్యూస్):** ఏప్రిల్ 18వ తేదీన హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ధర్నా చౌక్‌లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టనున్న మహాధర్నా కార్యక్రమానికి జిల్లాలోని యువజన కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యువజన కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో మోడీ నాయకత్వంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి భారతదేశంలో యువకులు, కార్మికులు, కర్షకులు రోడ్డున పడ్డారని,ఈరోజు ఈ దేశానికి వెన్నుముక అయినటువంటి రైతుల పొట్ట కొట్టి, వారిని రోడ్లపైకి లాగే విధంగా కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికాతో చీకటి ఒప్పందాలు చేసుకొని అమెరికా యొక్క వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాల ఎత్తివేసారని, దీనివలన భారతదేశంలో రైతుల తీవ్రంగా నష్టపోతున్నారని, భారత్ అమెరిక చేసుకున్న ఇండో అమెరికన్ డీల్ ను వ్యతిరేకిస్తూ శనివారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద ఉన్న ధర్నా చౌక్ లోధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు సాయికుమార్ అన్నారు. వైస్ ప్రెసిడెంట్ బెజ్జం బాల గంగాధర్ ,జిల్లా యువజన కాంగ్రెస్ సోషల్ కోఆర్డినేటర్ బెల్లం సాయితేజ, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ జంగం రాజేష్ అంబటి ఈశ్వర్ చల్లగుండ్ల సాయితేజ కొణిజర్ల మండలం అధ్యక్షుడు ముత్తారం జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు పంది రాజు గౌడ్ బెజ్జం నవీన్ సతీష్ ,రఘురాం,రామకృష్ణ,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# గోనె సంచుల గుట్టు బట్టబయలు



**కొణిజర్ల, ఏప్రిల్ 17 (మనం న్యూస్):** రాష్ట్రంలో మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియలో గోనె సంచుల అక్రమాలు భారీగా జరుగుతున్నాయన్న ఆరోపణలు సంచలనం రేపుతున్నాయి. ముఖ్యంగా మహబూబ్నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల నుంచి గోనె సంచులను ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలానికి అక్రమంగా తరలించి, అధిక ధరలకు విక్రయిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంలో మార్క్ ఫెడ్ డీఎంల పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు మాట్లాడుతూ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను కొంతమంది అధికారులు దుర్వినియోగం చేస్తూ అవినీతి కేంద్రంగా మార్చుకున్నారని ఆరోపించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... మహబూబ్నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల మార్క్ ఫెడ్ డీఎం నరసింహారావు ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా మార్క్ ఫెడ్ డీఎం శ్యామ్ ఇద్దరు అధికారులు కుమ్మక్కై గోనె సంచుల అక్రమ రవాణా జరుగుతోందని తెలిపారు. తుమ్మలపల్లి గ్రామానికి చెందిన డేరంగుల బ్రహ్మం అనే వ్యక్తి, సంబంధిత అధికారికి మామ కావడం వల్ల ఈ వ్యవహారం సజావుగా సాగుతోందని ఆరోపించారు. సీజన్ తక్కువగా ఉన్న మహబూబ్నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల నుంచి సుమారు 30,000 గోనె సంచులను రహస్యంగా తరలించి, కొణిజర్ల పరిధిలోని రైతుల అవసరాన్ని ఆసరాగా తీసుకుని అధిక ధరలకు విక్రయిస్తూ ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇంతటితో ఆగకుండా, అదే వ్యక్తి దళారిగా మారి స్థానిక రైతుల వద్ద నుంచి మొక్కజొన్నను తక్కువ ధరలకు కొనుగోలు చేయిస్తున్నారని ఆరోపించారు. మొక్కజొన్న పండించని రైతుల వద్ద నుంచి పట్టాదారు పాస్ పుస్తకాలు సేకరించి, వాటి పేర్లపై లోడ్లు ఎత్తుతున్నారని కూడా చెప్పారు. ఈ మొత్తం వ్యవహారం జిల్లా మార్క్ ఫెడ్ అధికారుల కనుసన్నల్లోనే జరుగుతోందని, సంబంధిత అధికారులు లారీ టెండర్ దారులను బెదిరించి టిక్కీకి రూ.15 వసూలు చేస్తూ లక్షల రూపాయలు అక్రమంగా సంపాదిస్తున్నారని మండిపడ్డారు. అదేవిధంగా, కొన్ని రోజుల క్రితం జిల్లా కలెక్టర్ను కలిసి ఈ వ్యవహారంపై ఫిర్యాదు చేసినప్పటికీ, ఖమ్మం జిల్లా మార్క్ ఫెడ్ డీఎం కలెక్టర్కు తప్పుడు నివేదిక సమర్పించారని సూరంపల్లి రామారావు ఆరోపించారు. దీంతో అసలు అక్రమాలు వెలుగులోకి రాకుండా మాయమాటలు చెప్పి వ్యవహారాన్ని మగ్గిస్తున్నారని ఆయన విమర్శించారు.

రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకొని గోనె సంచులు అమ్మడం, అక్రమ వసూళ్లు చేయడం ప్రభుత్వాధికారులకు తగదు అని ఇది పూర్తిగా మాఫియా తరహా వ్యవహారం అని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ వ్యవహారంపై ఉన్నత స్థాయి అధికారులతో పాటు సంబంధిత శాఖలు వెంటనే స్పందించి సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల కష్టాన్ని దోచుకుంటున్న వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని స్పష్టం చేశారు.

# రోడ్డు భద్రత...అందరి బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

అవర్లో ఆసుపత్రికి తరలించిన వారికి రాహ-వీర్ పథకం క్రింద 25 వేలు ప్రోత్సాహకంగా అందజేస్తామని తెలిపారు. పీఎం రాహత్ పథకం క్రింద ప్రమాద బాధితులకు లక్షన్నర వరకు నగదు రహిత చికిత్సను పూర్తిగా ఉచితంగా అందిస్తామని వివరించారు. ఈ పథకాలు గోల్డెన్ అవర్ను సమర్థవంతంగా వినియోగించేందుకు తీసుకొచ్చినవని తెలిపారు. సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం మన రక్షణ కోసమేనని, వాటిని తప్పించుకోవాలని ప్రయత్నించడం సరికాదని సూచించారు. కారులో ప్రయాణించే సమయంలో డ్రైవర్ మాత్రమే కాకుండా ప్రయాణికులు కూడా తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. ఖమ్మం జిల్లాలో టాప్ 30 యాక్సిడెంట్ బ్లాక్ స్పాట్లను గుర్తించి సరిదిద్దినట్లు తెలిపారు. దీని వల్ల ప్రమాదాలు తగ్గి ఈ ఏడాది 15 మంది ప్రాణనష్టం తగ్గిందని అన్నారు. మరిన్ని బ్లాక్ స్పాట్లను గుర్తించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్ను గుర్తించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (అఐ) టెక్నాలజీని వినియోగించి వాహనాలను గుర్తించి భారీ జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. పునరావృతంగా నిబంధనలు ఉల్లంఘించే వారి లైసెన్సులు రద్దు చేసి వాహనాలను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా రోడ్డు భద్రతలో అగ్రగామిగా నిలవాలని, ప్రమాదాలు జరగకుండా అందరూ కృషి చేయాలని సూచించారు. నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నదని తెలిపారు. రహదారులపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ప్రయాణికుల భద్రత అత్యంత ముఖ్యమని అన్నారు. హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం వల్ల ఎన్నో ప్రాణాలు కోల్పోతున్న సందర్భాలను చూస్తున్నప్పటికీ ఇంకా నిర్లక్ష్యం చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించి తమను తాము రక్షించుకోవాలని, ఒకరి ప్రాణ నష్టం కుటుంబానికి, తమకు ఎంతో పెద్ద నష్టాన్ని కలిగిస్తుందని తెలిపారు. లా అండ్ ఆర్డర్ అదనపు డిసిపి ప్రసాదరావు మాట్లాడుతూ అరైవ్ అలైవ్ అంటే ఇంటి నుంచి బయటకు వెళ్లిన ప్రతి ఒక్కరూ సురక్షితంగా తిరిగి ఇంటికి చేరుకోవడం అని భావించాలన్నారు. వాహనదారులు అందరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఆటో డ్రైవర్లు యూనిఫారం ధరించడం తప్పనిసరి అని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రయాణికులు కూడా హెల్మెట్ ధరించాల్సిందేనని స్పష్టం చేశారు.అలాగే కార్లు, ఇతర నాలుగు చక్రాల వాహనాలలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. అవగాహన కార్యక్రమం అనంతరం కఠినంగా నిబంధనలు అమలు చేస్తామని హెచ్చరించారు. అంతకుముందు కార్యాలయ ఆవరణలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కలెక్టర్, డాక్టర్లచే డ్రైవర్లకు నిర్వహిస్తున్న కంటి పరీక్షలను పరిశీలించారు. డ్రైవర్లు ఆరోగ్యంగా ఉండటం రోడ్డు ప్రమాదాల నివారణలో కీలకమని అన్నారు. అలాగే రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన ఆడియో విజువల్ (ఏవీ) ప్రదర్శనను వీక్షించారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్, మేయర్ లు కేఎంసి డిఆర్ఎఫ్ టీమ్ సిబ్బందికి హెల్మెట్లు ప్రధానం, రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు, ఆర్టీసీ ఖమ్మం రీజియన్ లో ఉత్తమ డ్రైవర్ లకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ఆర్టీఓ జె.ఎన్. శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్, ఏఎంవిఐలు జి. దినేష్, జి. సుమలత, ఆర్టీఏ మెంబర్ జి. వెంకన్న, కౌన్సిలర్లు, వాహనదారులు, ప్రజలు, సాంస్కృతిక సారథి కళాకారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.